కర్నూలు | నంద్యాల
వార్త
9 నవంబర్ 2025 ఆదివారం పేజీలు 4

# కర్నూలు నుండి వైజాగ్ కు నూతన బస్సు సర్వీసులు ప్రారంభించిన మంత్రి భరత్



**కర్నూల్ హాస్పిటల్ నవంబర్ 8 ప్రభాతవార్త :**
కర్నూలు నుండి విశాఖపట్నంకు బస్సు సర్వీసులు ఉండటం వల్ల టూరిజం పరంగా ఎంతో అభివృద్ధి జరుగుతుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ చెప్పారు. నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ లో 3 ఏ.సీ బస్సు నూతన సర్వీసులను కర్నూలు నుండి విశాఖపట్నంకు ఆయన ప్రారంభించారు. అనంతరం మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ కర్నూలు నుండి వైజాగ్ వెళ్లే ప్రయాణికులకు మెరుగైన సౌకర్యం కల్పించాలన్న ఉద్దేశంతో ఏ.సీ సర్వీసులు అందుబాటులోకి తీసుకువచ్చామని చెప్పారు. దీనివల్ల రెండు ప్రాంతాలకు కనెక్టివిటీ పెరుగుతుందన్నారు. వైజాగ్ కు బస్సు సర్వీసులు కావాలని తెలిసిన వెంటనే అధికారులకు తగు సూచనలు ఇచ్చి ఈ సౌకర్యాన్ని తీసుకొచ్చినట్లు చెప్పారు. ఇటీవల రోడ్డు ప్రమాదాలు జరిగి ఎంతోమంది ప్రాణాలు కోల్పోయిన ఘటన తనకు ఎంతో బాధ కలిగించిన అన్నారు. ప్రమాదాలు జరిగిన సమయంలో ఆటోమేటిక్ స్ప్రింక్లర్ సిస్టమ్ బస్సులో ఉంటే ప్రాణాపాయం జరగకుండా ఉంటుందన్నారు. ఈ విషయంపై తాను ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి లేఖ రాసినట్లు చెప్పారు. త్వరలో ఢిల్లీ వెళ్ళి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీను కలిసి ఆటోమేటిక్ స్ప్రింక్లర్ సిస్టమ్ పై చర్చిస్తానని మంత్రి టీజీ భరత్ చెప్పారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ఆర్టిసి అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




## నెలలు తరబడి.. కెనరా బ్యాంక్ ఎటిఎం బంద్

**: ప్రజలు వ్యాపారులు నానా అవస్థలు**

**చిప్పగిరి, నవంబర్, 08, ప్రభాతవార్త :**
మండల కేంద్రమైన చిప్పగిరిలో కెనరా బ్యాంక్ ఎటిఎం నెలల తరబడి బంద్ ఉండడంతో మండల ప్రజలు వ్యాపారులు తదితరులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం వివిధ రకాల సేవలలో భాగంగా ఎమర్జెన్సీ మనీ ట్రాన్స్ఫర్ కోసం ప్రజలను వ్యాపారులను వారి వారి అవసరాలను దృష్టిలో ఉంచుకొని మండల కేంద్రమైన చిప్పగిరిలో కెనరా బ్యాంక్ ఎటిఎం బ్యాంకు ప్రక్కన ఏర్పాటు చేసింది. అయితే కొన్ని నెలల నుండి ఈ ఏటీఎం బంద్ ఉండడంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏటీఎం ఉందని కెనరా బ్యాంక్ మేనేజర్ కు పలుమార్లు ప్రజలు సమస్యను తీసుకెళ్లిన ప్రయోజనం లేకుండా పోయిందని మండల ప్రజలు శనివారం ప్రభాతవార్తతో ఆరోపిస్తున్నారు. ఒకరోజు రెండు రోజులు లేక వారం రోజులు ఏటీఎం పనిచేయకపోవచ్చు కానీ నెలల తరబడి పనిచేయకపోవడం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కెనరా బ్యాంక్ ఎటిఎం తప్ప, మండలంలో వేరే మరొక ఏటీఎం ఏది లేకపోవడంతో ప్రజలు నానా అవస్థలు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా కెనరా బ్యాంకు సంబంధిత పై అధికారులు చర్యలు తీసుకొని చిప్పగిరిలో ఏటీఎం తెరుచుకునే విధంగా చూడాలని మండల ప్రజలు అధికారులను కోరుతున్నారు.

# అయ్యవార్లకు సవాల్.. టెట్ పరీక్ష..!

- టెట్ నిర్వాహణపై టీచర్ల తీవ్ర ఆందోళన..
- 2010కి ముందు నియమతులైన ప్రభుత్వ టీచర్లకు తప్పనిసరి ..
- టెట్‌పై గళం విప్పుతున్న సీనియర్ ఉపాధ్యాయులు..



"ప్రభుత్వం తీసుకోవాల్సిన కీలక చర్యలు.. ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్) తప్పనిసరి చేయాలన్న సుప్రీం కోర్టు తీర్పు నేపథ్యంలో, ఉద్యోగంలో ఉన్న ప్రతి ఉపాధ్యాయుడు తీవ్ర మానసిక ఆందోళనకు గురవుతున్నారు.. ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్లగా విధులునిర్వర్తిస్తున్న ఉపాధ్యాయులందరికి ఉపాధ్యాయ అర్హత పరీక్ష తప్పనిసరి చేస్తూ ఇటీవల సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుకు అనుగుణంగార్రాష ప్రభుత్వాలు టెట్ నిర్వహణకకు సన్నాహాలు చేస్తున్నాయి..దీంతో ఉపాధ్యాయ వర్గాల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది..ముఖ్యంగా 2010 సంవత్సరంకు ముందు నియమితులైన సీనియర్ ఉపాధ్యాయులు ఈ నిర్ణయంపై గళం విప్పుతున్నారు".. ఇన్-సర్వీస్‌లో ఉన్న ఉపాధ్యాయులు అప్పటి ప్రభుత్వ నిబంధనల మేరకు విద్యార్హతలు, పరీక్షలు రాసి డిఎస్సి ద్వారా నియామకం చేపట్టడం జరిగింది..సుమారు 25, 30 సంవత్సరాలు పాటు సర్వీసును పూర్తి చేసుకున్న వారికి ఇప్పుడు టెట్ పాస్ తప్పనిసరి చేయడం ఉపాధ్యాయుల్లో తీవ్ర ఒత్తడికి గురి చేస్తోంది..

**కోసిగి, నవంబరు 8, ప్రభాతవార్త :**
**సబ్జెక్ట్ల సవాల్:** ప్రస్తుతం బోధించే సబ్జెక్టులతో పాటు, టెట్ సిలబస్‌లో ఉన్న ఇతర సబ్జెక్టుల కోసం సిద్ధం కావడం పెద్ద సవాల్‌గా మారిందని కొందరు టీచర్లు చెబుతున్నారు..

**బోధన-పరీక్షల ఒత్తిడి:**
డిగ్రీలు, పోటీ పరీక్షల ద్వారా ఉద్యోగాలు పొందిన ఉపాధ్యాయులంతా దశాబ్దాల సర్వీస్ తరువాత ఇప్పుడు మళ్లీ టెట్‌కు సిద్ధంకావాలంటే విద్యార్థులకు పాఠాలు చెప్పేందుకు సమయం దొరకడం లేదని, టీచర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..ఒకవైపు బోధనమరోవైపు ఈ పరీక్షల ఒత్తిడి..ఏమి చేయాలో పాలు పోయడం లేదని వాపోతున్నారు..

**విద్యార్థులపై తీవ్ర ప్రభావం:**
టెట్ సన్నద్ధత ఒత్తిడి కారణంగా, పాఠశాలల్లో విద్యార్థులపై పూర్తి స్థాయిలో దృష్టి సారించలేక పోతున్నామని, ఇది పిల్లల భవిష్యత్తుపైప్రభావం చూపుతుందని ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారు..

**టెట్ నిర్వహణ:** సుప్రీం కోర్టు తీర్పు నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాలు టెట్ నిర్వాహణకు సంబందించి షెడ్యూల్‌నుప్రకటించి, ఇన్-సర్వీస్ టీచర్ల్లకు కూడా అవకాశం కల్పించాయి.. ఉద్యోగంలో కొనసాగడానికి, ముఖ్యంగా పదోన్నతులకు ఈ టెట్‌ఉత్తీర్ణత తప్పనిసరి కావడంతో, సీనియర్ ఉపాధ్యాయులు తమ అనుభవాన్ని పక్కన పెట్టి మళ్లీ అర్హత పరీక్ష రాయాల్సిన పరిస్థితిఏర్పడింది.. ఈ ఒత్తిడి వాతావరణం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలపై ప్రభావం చూపే అవకాశం ఉందని విద్యావేత్తలుఅభిప్రాయపడుతున్నారు..

**రివ్యూ పిటీషన్ దాఖలు:**
సుప్రీం కోర్టు తీర్పుపై రాష్ట్ర ప్రభుత్వం తరుపున తక్షణమే రివ్యూ పిటిషన్‌ను దాఖలు చేయాలని ఉపాధ్యాయులు డిమాండ్ చేస్తున్నారు. 2010కి ముందు నియామకమైన, సుదీర్ఘ సర్వీసు అనుభవం ఉన్న ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని లేదావారికి ప్రత్యేకమైన వెసులుబాటు కల్పించాలని సీనియర్ ఉపాధ్యాయులు అభ్యర్థిస్తున్నారు..

**కేంద్రంపై ఒత్తిడి:**
సుప్రీం కోర్టులో సానుకూల ఫలితం రాకపోతే కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి, విద్యాహక్కు చట్టంలో తగిన సడలింపులు తీసుకురావడానికి కృషి చేయాలి.. టెట్ విధానంలో మార్పులు తీసుకురావాల్సిన అగత్యం ఉంది..

**టెట్ విధానంలో మార్పులు..ప్రత్యేక టెట్ నిర్వహణ:**
కొత్తగా ఉద్యోగంలో చేరేవారికి నిర్వహించే సాధారణ టెట్ కాకుండా ఇన్-సర్వీస్ ఉపాధ్యాయులకు వారి బోధనా అనుభవం అలాగే వృత్తి నైపుణ్యాలు ఆధారంగా ప్రత్యేక టెట్‌ను సులభతరంగా రూపొందించాల్సి ఉంది.. కొందరు నిపుణుల సూచన ప్రకారం జిఓటి లేదా ఈవోటి పరీక్షల మాదిరిగా చూసి రాసే పద్ధతిలో టెట్ నిర్వహించడాన్ని పరిశీలించాల్సి ఉంది..

• వివరాలు 2లో

## ఆటోలలో పరిమితికి మించి తీసుకెళ్తే చర్యలు

**– సిఐ యుగంధర్**

**వెల్దుర్తి, నవంబర్8, ప్రభాతవార్త :**
ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్తే చట్టపరమైన చర్యలు తప్పవని వెల్దుర్తి సర్కిల్ సిఐ యుగంధర్ ఆటోడ్రైవర్లకు హెచ్చరించారు. ఈ సందర్భంగా వెల్దుర్తి పట్టణ సమీపంలోని హనుమాన్ సర్కిల్ వద్ద టాటామ్యాజిక్ ఆటో టాప్‌పైన ప్రయాణికుల కూర్చోవడం గమనించిన సిఐ,ఎస్సైలు ఆటోను నిలిపివేశారు. ఆటో టాప్‌పై కూర్చున్న వారిని దింపారు. ఆటోను పోలీస్‌స్టేషన్‌కు తరలించి జరిమాన విధించారు. ఈ కార్యక్రమంలో సిఐ వెంట ఎస్సై నరేష్,సిబ్బంది పాల్గొన్నారు.

**-ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించవద్దు**
**-ఎస్సై నరేష్**

వెల్దుర్తి పట్టణంలోని పాతబస్టాండ్,రామళ్లకోట రోడ్డు, కర్నూలు, డోన్‌రోడ్డులో వ్యాపారస్తులు, తోపుడు బండ్లు, రకరకాల వ్యాపారాలు చేసుకుంటున్న వ్యాపారస్తులతో శనివారం వెల్దుర్తి ఎస్సై నరేష్ మాట్లాడారు. ఆయన పాతబస్టాండ్‌కు చేరుకొని ప్రధాన వీధుల్లో తిరుగుతూ వ్యాపారస్తులకు పలుసూచనలు చేశారు. మీ వా ్యపారాలు మీరు చేసుకోవాలని అయితే ట్రాఫిక్ అంతరాయం కలిగించవద్దని వారికి ఎస్సై సూచించారు. మీకు గ్రామపంచాయతీ వారు నిర్దేశించిన స్థలాల్లో వ్యాపారం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వెంట, ఇఓ లక్ష్మీనాథ్, పోలీస్‌సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు ప్రజల్లో వ్యతిరేకత

**– మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి**



**రుద్రవరం, నవంబరు 8, ప్రభాతవార్తః**
ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రైవేట్ విధానాన్ని ప్రజలు పెద్ద ఎత్తున వ్యతిరేకిస్తున్నారని ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రం రుద్రవరంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేస్తున్న కారణంగా ప్రజల మద్దతు కొరకు కోటీ సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర ్భంగా ఆయనమాట్లాడుతూ కోటీ సంతకాల సేకరణ కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున ముందుకు వచ్చి ఉత్సాహంగా స్వచ్ఛందంగా సంతకాలు చేస్తున్నారు. గతంలో దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి పేద విద్యార్థుల కోసం ఫీజు రీయింబర్స్ మెంట్ పథకం పెట్టారన్నారు. ఆయన కుమారుడు మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అడుగు ముందుకు వేసి అమ్మఒడి, ఫీజు రీయింబర్ ్స మెంట్‌తో పాటు మెడికల్ విద్యను ప్రవేశపెట్టారన్నారు. అందులో భాగంగా 17 మెడికల్ కళాశాలలు తీసుకువచ్చారన్నారు. ఇప్పటికే 8 కళాశాలలు పూర్తి అయ్యాయని, మరో 9 పూర్తి కావాల్సి ఉందన్నారు. పూర్తిగా తయారైన పులివెందుల మెడికల్ కళాశాలను 50 సీట్లు కేం ద్రం కేటాయిస్తే వాటిని కూడ రాష్ట్ర ప్రభుత్వం వద్దని వ్యతిరేకించిందన్నారు. నారాయణ, చైతన్య, కళాశాలల్లో యాజమాన్యాలతో కుమ్మకై ఎకరా రూ.100ల చొప్పున అమ్మేయడానికి సిద్ధపడ్డారని ఆయన అరోపించారు. ఈకార్యక్రమంలో ఆళ్లగడ్డ మార్కెట్‌యార్డు కమిటీ మాజీ చైర్మన్ గంధం వీర రాఘవరెడ్డి, ఎంపీపీ బాలస్వామి, మండల వైసీపీ కన్వీనర్ ప్రసాద్‌రెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ యర్రం నర్సిరెడ్డి, ఆర్ఎంపి డాక్టర్ ఎండుపల్లి ప్రభాకర్, చిన్నకంబలూరు పోషం లక్ష్మీకాంతరెడ్డి, రమణారెడ్డి, మదార్‌సాహేబ్, పాణ్యం నాగేష్, తెలుగు టిపి నరసింహారావు, జాకీర్ ఉశేన్, గఫూర్ సాహేబ్, బాలీశ్వర్‌రెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, బండారు గొల్ల పెద్దన్న, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహానందీశ్వరుని సన్నిధిలో డిపిఓ పూజలు

**మహానంది, నవంబరు 8, ప్రభాతవార్తః** మహానందీశ్వరస్వామి వారి సన్నిధిలో జిల్లా పంచాయితీ అధికారి నాగరాజు దంపతులు పూజలు నిర్వహించారు. శనివారం స్వామివార్ల దర్శనార్థమై వచ్చిన వారు శ్రీకామేశ్వరీదేవి సహిత మహానందీశ్వరస్వామివార్లకు అభిషేకార్చనలు నిర్వహించారు. ఆలయ అనవాయితీ ప్రకారం కళ్యాణమండపంలో వేదపండితులు రవిశంకర్ అవధాని, నాగేశ్వరశర ్మ, హనుమంతు శర్మల ఆశీర్వచనం మధ్య కండువా కప్పి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## సామాజిక తత్వవేత్త భక్త కనకదాసు..

**: సునయన ఆడిటోరియంలో భక్త కనకదాసు జయంతి వేడుకలు**

**కర్నూలు, నవంబర్ 8, ప్రభాతవార్త :**
మనుషులలో కులవివక్ష ఉన్నా, మనుషులంతా ఒక్కటే అన్న సూత్రాన్ని ఆచరణలో చూపిన వ్యక్తి భక్త కనకదాసు అని జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ అన్నారు. శనివారం ఉదయం భక్త కనకదాసు జయంతిని పురస్కరించుకొని కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ 16వ శతాబ్దంలోనే భక్త కనకదాసు సమతావాది, భక్తి తత్వవేత్తగా గుర్తింపు పొందారని పేర్కొన్నారు. ఆయన రచించిన కీర్తనలు భక్తి, సమానత్వం, మానవతా విలువలను ప్రతిబింబించాయని చెప్పారు. కులాల మధ్య తేడాలను పక్కనబెట్టి, భక్తి మార్గంలో సమానత్వాన్ని ప్రబోధించిన భక్త కనకదాసు సమాజానికి ఆదర్శమన్నారు. ఆయన జీవితం నుండి ప్రతి ఒక్కరూ భక్తి, వినయం, సమానత్వం నేర్చుకోవాలని సూచించారు. బీసీ వెల్ఫేర్ అధికారి ప్రసూన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ వేడుకను ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. బీసీ వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని, వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జాకీర్ హుస్సేన్, బెస్త కార్పొరేషన్ డైరెక్టర్లు మల్లికార్జున, భాస్కర్, కురువ సంఘం డైరెక్టర్ శ్రీనివాసులు, గొర్ల సంఘం చైర్మన్ శ్రీనివాసులు, శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ సుబ్బయ్య, కురువ సంఘం డైరెక్టర్ వెంకట రాముడు, జిల్లా కురువ సంఘం అధ్యక్షులు రంగస్వామి, మహిళా అధ్యక్షులు లీలమ్మతో పాటు పత్తికొండ శ్రీనివాసులు, శివనారాయణ, రవికుమార్, ధనుంజయుడు, రామచంద్రుడు, దుర్గన్న, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.





## కనకదాస సేవలు ఆదర్శనీయం ..

**: జిల్లా పోలీసు కార్యాలయంలో భక్త కనకదాస జయంతి వేడుకలు**

**కర్నూలు, నవంబర్ 8, ప్రభాతవార్త :**
సామాజిక సమానత్వానికి మార్గం చూపిన భక్త కవి, తత్వవేత్త భక్త కనకదాస జయంతిని కర్నూలు జిల్లా పోలీసులు శనివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ ఆదేశాల మేరకు జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎఆర్ అదనపు ఎస్పీ కృష్ణమోహన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమ ప్రారంభంలో భక్త కనకదాస చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అదనపు ఎస్పీ కృష్ణమోహన్, ఈ సందర్భంగా మాట్లాడుతూ భక్త కనకదాస తన కీర్తనల ద్వారా కుల వివక్షలను, సామాజిక అసమానతలను ప్రశ్నించారని తెలిపారు. ఆయన మానవత్వం, సమానత్వం, భక్తి తత్వాలను తన రచనల ద్వారా ప్రజల్లో నాటారని అన్నారు. పోలీసు శాఖ కూడా కనకదాస స్ఫూర్తిని అనుసరించి, వివక్ష లేకుండా సమాజంలోని అట్టడుగు వర్గాలకు సత్వర న్యాయం అందించే దిశగా చిత్తశుద్ధితో పనిచేయాలని సిబ్బందిని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ పోతల రాజు, ఆర్ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## నల్లమలలో శాఖహార..మాంస హార..

# జంతువుల లెక్కింపుపై.. అటవీశాఖ..!

: ఆధునిక టెక్నాలాజితో నల్లమలలో జల్లెడ పట్టేందుకు ప్రణాళిక
: ఆల్ ఇండియా టైగర్ సెన్సెస్‌కు అటవీశాఖ అధికారులు సిద్ధం
: అడవిలో స్మగ్లింగ్, వేటగాళ్లను నివారించే విదంగా ఆధునిక టెక్నాలాజి
: రాత్రివేళ సమయంలో డ్రోన్ కెమెరాలతో పెద్దపులి, చిరుతపులి భద్రత
: ఎన్ఎస్‌టిఆర్ నంద్యాల సర్కిల్ ఫీల్డ్ డైరెక్టర్ విజయకుమార్ ఐఎఫ్ఎస్‌తో ట్రాఫ్ కెమెరాలు ఏర్పాటుకు కృషి





**ఆత్మకూరు, నవంబర్08, ప్రభాతవార్త:**
నల్లమల పెద్దపులుల అభయారణ్యంలో నాగార్జునసాగర్ - శ్రీశైలం ఎన్ఎస్‌టిఆర్ పరిధిలో ఆధునిక టెక్నాలాజితో నల్లమలలో జంతువుల సంరక్షణ పర్యావరణం అడవి సంపద స్మగ్లర్ల వేట నివారించే విదంగా రాష్ట్ర వ్యాప్తంగా అటవీశాఖ ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నట్లు సమాచారం. నల్లమల అటవీ ప్రాంతంలోని నంద్యాల ఎన్ఎస్‌టిఆర్ సర్కిల్ పరిధిలో ఉన్న మార్కాపురం, ఆత్మకూరు, గిద్దలూరు డివిజన్ల పరిధిలో ఆల్ ఇండియా టైగర్ సెన్సెస్ ఏర్పాటుకు అటవీశాఖ ఉన్నతాధికారులు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే నల్లమల అటవీ ప్రాంతంలో వన్యప్రానుల సంరక్షణ, వేటగాళ్ళు, స్మగ్లరులపై అటవీశాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు. పెద్దపులి సంరక్షణకు కొత్త టెక్నాలాజిని వినియోగిస్తున్నారా అనే విషయాలపై ప్రభాతవార్త పాఠకులకు ప్రత్యేక కథనం అందించనుంది. ఎన్ఎస్‌టిఆర్ పరిధిలో ఆల్ ఇండియా టైగర్ సెన్సెస్ క్రింద రాష్ట్ర వ్యాప్తంగా ఫేస్ -1 మొదటి విడత క్రింద చిరుత పులులు, పెద్దపులులు, మాంసహార జంతువులను లెకి ్కంచనున్నారు. వీటితో పాటు జింకలు, చుక్కల దుప్పి అన్ని రకాల జాతుల జంతువులను శాఖహారంగా లెకి ్కంచేందుకు మరో చొరవ తీసుకుంటున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన అటవీశాఖ ఉన్నతాధికారుల సమావేశంలో వీటిపై ప్రత్యేకంగా 7మంది ఐఎఫ్ఎస్ ఉన్నతాధికారులు ప్రత్యేక శిక్షణ తీసుకోవడం జరిగింది. ఈ శిక్షణలో నవంబర్ నుంచి జనవరి వరకు అటవీశాఖ సిబ్బందికి శిక్షణ ఇస్తూ టైగర సెన్సెన్స్‌లో జంతువుల యెక్క వివరాలను ఎలా లెక్కిస్తారా అనే విషయాలను తెలుపుతారు. జనవరి నుంచి మే నెల వరకు నల్లమలలోని ఎన్ఎస్‌టిఆర్ శ్రీశైలం పెద్దపులుల అభయారణ్యం పరిధిలో టైగర్ ఫగ్‌మార్ ్క సేకరింటి వాటి వివరాలను ఎంపిసిఏకు పంపిస్తారు. నల్లమల అడవుల నుంచి శేషాచలం అడవుల వరకు కారిడార్‌లో తిరిగే పెద్దపులి భద్రత కోసం ప్రత్యేక ట్రాఫ్ కెమెరాలను ఏర్పాటు చేయనున్నారు. ఈ ట్రాఫ్ కెమెరాలు దాదాపు రూ.1700ల కెమెరాలను టైగర్ సెన్సెస్ ద్వారా ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ కెమెరాలు ఎన్ని రకాల జంతువులు వెళ్లారనే విషయాలను పూర్తిగా లెక్కిస్తారు. రాత్రివేళ సమయంలో ముఖ్యమైన అడవి ప్రాంతంలో థర్మల్ డ్రోన్ కమెరాలతో రాత్రి వేళ సమయంలో స్మగ్లరులను, వేటగాళ్లను..గుర్తించే విదంగా కొత్త టెక్నాలాజిని వినియోగిస్తున్నట్లు సమాచారం..

• వివరాలు 2లో

## వైభవంగా శ్రీ భక్త కనకదాసు జయంతి వేడుకలు..!

**: అట్టాసంగా పొట్టేల పందెం పోటీలు**
**: పోటీలను ప్రారంభించిన నరవ విజేతలకు నగదు బహుమతులు అందించిన టిడిపి నేతలు**

**పెద్దకడబూరు నవంబర్ 8 ప్రభాతవార్త :**
కురువ ల ఆరాధ్య దైవం శ్రీ భక్త కనకదాసు జయంతి వేడుకలు మండల కేంద్రమైన పెద్దకడబూరు లో శనివారం కురువ సోదరులు వైభవంగా జరుపుకున్నారు చిన్న తుంబలం ముచ్చుగిరి పెద్దకడబూరు గ్రామాల్లో భక్త కనకదాసు విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు భక్త కనకదాసు జయంతి వేడుకల సందర్భంగా మండల కేంద్రమైన పెద్దకడబూలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పొట్టేల పందెం పోటీలను టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి ప్రారంభించారు పొట్టేల పోటీలను చూడడానికి ప్రజల భారీ సంఖ్యల హాజరయ్యారు పోటీలో గెలుపొందిన విజేతలకు మొదటి రెండు మూడవ స్థానంలో నిలిచిన పొట్టేళ్ల యజమానులకు టిడిపి మంత్రాలయం ఇంచార్జ్ రాఘవేందర్ రెడ్డి సోదరుడు రామకృష్ణారెడ్డి, కురువ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుడిసె శివన్న టిడిపి టౌన్ అధ్యక్షులు దిడ్డికాటి మల్లికార్జున విరుపాక్షి మాజీ ఉపసర్పంచ్ గూడు బాషా లు నగదు బహుమతులు అందజేశారు పోటీల్లో గెలిచిన వారిని అభినందించారు సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ భక్త కనకదాసు సేవలు అందరికీ ఆదర్శం అన్నారు భక్త కనకదాసు చిత్రపటాలను ఊరేగిస్తూ కురువ సోదరులు భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు బసలదొడ్డి ఈరన్న ఏసేపు కంపాడు మునెప్ప సొసైటీ చైర్మన్లు మీసేవ ఆంజనేయులు, కందనాతి నరసప్ప డైరెక్టర్లు ఎంజి నరసన్న కలగట్ల లక్ష్మన్న టిడిపి నాయకులు నరసన్న మొండి నరసింహులు , రామాంజనేయులు మధు రామంజిని టోర్నమెంట్ నిర్వాహకులు విక్రమ్ రవి గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు



# నవంబరు 26న దేశవ్యాప్త నిరసనలు

**: దేశానికి వెన్నుముఖ రైతన్న, సంపద సృష్టించే కార్మికరంగంలను బలోపేతం చేద్దాం : ఐక్యపోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం : రావులపల్లి రవీంద్రనాథ్ ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు**




**కర్నూలు, నవంబర్ 08, ప్రభాతవార్త ప్రతినిధి :**
నవంబరు 26న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న కార్మిక, రైతు వ్యతిరేఖ విధానాలను 4 లేబర్ కోడ్లు, మూడు నల్లచట్టాలు, ఇటీవల కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన సెంట్రలేబర్ పాలసీని నిరసిస్తూ రాష్ట్ర రాజధానులు, జిల్లా కేంద్రాలులో కేంద్ర కార్మిక సంఘాల ఇచ్చిన పిలుపుమేరకు నిరసన కార్యక్రమాలు విజయవంతం చేయాలని ఏఐటీ యూసీ రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాద్ కార్మికులకు పిలుపు నిచ్చారు. శనివారం సీఆర్ భవన్ లో ఏఐటీయూసీ డిప్యూటి జిల్లా కార్యదర్శి ఎం క్రిష్ణయ్య అధ్యక్షతన ఏఐటీయూసీ జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరైనారు. రవీంద్రనాథ్ మాట్లాడుతూ స్వాతం త్ర్యోద్యమంలో పాల్గొన్న ఏకైక కార్మికసంఘం ఏఐటీయూసీ అన్నారు. కార్మికవర్గం తిరుగుబాటు చేస్తే పాలకవర్గం వెన్నులో వనుకు పుట్టేవిధంగా సంఘాలను బలోపేతం చేయాలన్నారు. పాలక వర్గాలు కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలి కాని వారికి సమస్యలు సృష్టించే విధంగా ఉండకుడదన్నారు. 1926లోనే బ్రిటీష్ ప్రభుత్వంపై ఉద్యమాలు చేసి కార్మికయాక్ట్ తెచ్చిందన్నారు. పనిభద్రత చట్టం, 8గంటలు పనివిధానం లాంటి 44 కార్మిక చట్టాలను ఎన్నో పోరాటాలు చేసి సాధించడం జరిగిందన్నారు. కేంద్రంలో మెడీ ప్రభుత్వం 44 కార్మికచట్టాలను రద్దుచేసి 4 కోడ్లను తీసుకు వచ్చి కార్మికుల ప్రయోజనాలను కాలరాసి, కార్పొరేట్, పారిశ్రామిక వేత్తలకు కార్మికులు ఊడిగం చేయాలని, కార్మికులను బానిసలుగా మార్చడానికి కుట్ర చేస్తుందని విమర్శించారు. 3 నల్లచట్టాలను తీసుకు వచ్చి రైతాంగాన్ని వెన్నువిరిచే చట్టాలను తీసుకు వచ్చిందన్నారు. దీనికి నిరసనగా రైతాంగం పెద్దఎత్తున ఢిల్లీ నగర శివారులో సుదీర్ఘపోరాటం చేసి నల్లచట్టాలను రద్దుచేస్తానని కేంద్రప్రభుత్వం హామీ ఇచ్చిన తరువాతనే ఉద్యమం విరమించడం జరిగిందన్నారు. నేడు పాలకులు అవలంబిస్తున్న విధానం వలన పనిభద్రత కరువైందని, సుప్రీంకోర్టు తీర్పు అమలు అనుగుణంగా రూ. 26,000 వేతనం, సమానపనికి సమాన వేతనం అమలు చేయడం లేదు అన్నారు. కార్మిక సంఘాలతో ఎటువంటి చర్చలు నిర్వహించకుండా సెంట్రల్ లేబర్ పాలసీ విధానం ప్రవేశపెట్టడం దుర్మార్గమన్నారు. భవిష్యత్తులో నాలుగు లేబర్ కోడ్లు, మూడు నల్లచట్టాలు కార్మికులకు, రైతులకు ప్రమాదకరంగా మారనున్నాయన్నారు.. రాష్ట్ర ప్రభుత్వం పురుషులతోపాటు స్త్రీలు కూడా రాత్రి వేళల్లో పనిచేయాలని జీవో తేవడం దుర్మార్గమన్నారు. కార్మికుల పనిదోపిడీ చేస్తానంటు ఊరుకునేది లేదన్నారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనేనినాదంతో సీపీఐ నాడు పోరాటం చేసి 32 మంది యువకులు ప్రాణాలు త్యాగాలు చేసి, వామపక్షపార్టీ ప్రజాప్రతినిధులు తమ పదవులు త్యాగాల ఫలితంగానే ఏర్పడిందన్నారు. ఇటువంటి ప్యాక్టరీని ప్రైవేట్ వ్యక్తులకు అప్పగిస్తామంటే ఏఐటీయూసీ చూస్తూ ఊరుకోదని, ఏఐటీయూసీ సుదీర్ఘ పోరాటా ఫలితంగానే ఇంత వరకు కాపాడుకోగలుగు తున్నామన్నారు. కార్మికవర్గాల సమస్యల పరిష్కారం కోసం ఐక్యపోరాటా వేదికగా ఏఐటీయూసీ పనిచేస్తుందన్నారు. దేశంలోని 12 కేంద్రకార్మికసంఘాలు, 450 స్వతంత్ర్య సంఘాలను ఒక వేధిక పైకి తీసుకు వచ్చిందన్నారు. ఐక్యపోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. భవిష్యత్లో ఐక్య పోరాటాలు చేసి కార్మికవర్గాల ప్రయోజనాలే లక్ష్యంగా ఉద్యమాలు చేయాలన్నారు. కార్మిక సంఘల బలోపేతం చేసి, హక్కులు సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయకపోతే మరింత నష్టపోతామన్నారు. పాలక వర్గం వెన్నులో వనుకు పుట్టేవిధంగా ఏఐటీయూసీ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేయడానికి కార్యచరణఖి రూపొందిస్తు న్నామన్నారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ లెనిన్ బాబు మాట్లాడుతూ దేశంలో రైతాంగం తరువాత కీలకపాత్ర పోషిస్తుందని కార్మిక వర్గమే అన్నారు. అనేక పోరాటాలు చేసి సాధించుకున్న చట్టాలను కేంద్రంలో మోడీ ప్రభుత్వం రద్దుచేసిందని, కేంద్రంలో మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అవలంబి బిస్తున్న కార్మిక వ్యతిరేఖ విధానాలను వ్యతిరేఖంగా పనిచేస్తుందన్నారు. పనిభద్రత కోసం, కార్మికుల హక్కుల రక్షణ కోసం ఏఐటీయూసీ చేపడుతున్న సమరశీల పోరాటాలకు సీపీఐ సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు. అనంతరం ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి జే లలితమ్మ, రమేష్ బాబు, సీనియర్ నాయకులు మనోహర్ మాణిక్యం, మక్బుల్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్ మునెప్పలు ప్రసంగించారు. అంతకు ముందు ఏఐటీయూసీ నగర కార్యదర్శి చంద్రశేఖర్ సంతాప తీర్మాణం ప్రవేశపెడుతూ ఇటీవలన అనారోగ్యంతో మృతి చెందిన సీపీఐ పూర్వపు జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి, కర్నూలు నగర శివారులో బస్సు ప్రమాదంలో మృతి చెందిన 19 మంది ప్రయాణికులు, చేవెళ్ళలో మృతులకు, సీపీఐ ప్రజాసంఘాల్లో పనిచేసి మృతి చెందిన కార్మికులకు నివాళులు అర్పిస్తూ రెండు నిముషాలు మోనం పాటించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర అధ్యక్షులు వెంకటేష్, నాయకులు రామాంజి, ఈశ్వర్, గణేష్, రాము, నల్లన్న, చౌడేశ్వరీ, రుక్మిణి, స్వాములు, శివ, పురుషోత్తం, రాజు, హమీద్, ప్రణీత్, రహిమాన్ తోపాటు వివిధ ప్రజాసంఘాల నాయకులు, కర్యకర్తలు పాల్గొన్నారు.

## భక్తుల అన్నదాన వితరణకు పచ్చళ్లు విరాళం

**శ్రీశైలంప్రాజెక్టు, నవంబరు 8, ప్రభాతవార్త :**



శ్రీశైల దేవస్థానం ఆధ్యర్యంలో నడుపబడుతున్న నిత్యన్నదాన వితరణలో భక్తులకు పంపిణి చేసేందుకు ఉచితంగా మామిడి, నిమ్మకాయ రెండు రకాల పచ్చళ్లను విరాళంగా దాతలు అందజేసారు. ఈ పచ్చళ్లను బెంగూళూరు వాస్తవ్యులు ఆనంద్ స్వామి, హైదరబాద్ వాస్తవ్యులు జిట్ట చంద్రశేఖర్రెడ్డిలు ఇరువురు దాతలు రూ. 2 లక్షల విలువ చేసే పచ్చళ్లను దేవస్థానం అన్నదానం పర్యవేక్షకురాలు దేవికకు అందజేసారు. శ్రీభ్రమరాంబా మల్లికార్జున స్వామివార్ల దర్శనార్థం వచ్చే భక్తులకు అన్నదాన వితరణ పంపిణికి పచ్చళ్లను అందజేయడం తమకు ఎంతో సంతోషంను ఇస్తుందని దాతలు తెలిపారు.

## కర్నూలు జిల్లా సమగ్రాభివృద్ధికై నిధులు కేటాయించాలి

**దేవనకొండ, నవంబరు 8, ప్రభాతవార్త ;**



అత్యంత వెనకబడిన కర్నూలు జిల్లా సమగ్రాభివృద్ధికి రూ. 20 వేల కోట్లు నిధులు కేటాయించి జిల్లాలో పెండింగ్లో ఉన్న వేదావతి, గుండ్రేవుల, ఆర్డీఎస్ కుడి కాలువ ప్రాజెక్టులను పూర్తి చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి సి. రమేష్, మండల కార్యదర్శి ఎం. రామాంజనేయులు డిమాండ్ చేశరు. శనివారం వారు దేవనకొండలో ముఖ్యుల సమావేశంలో వట్లాడారు. ఈనెల 11న కర్నూలు నగరంలో జరిగే ఏఐవైఎఫ్ జిల్ల సదస్సును జయప్రదం చేయాలన్నారు. ఒకప్పటి ఆంధ్ర రాష్ట్ర రాజధాని ప్రస్తుత పాలకుల నిర్లక్ష్యం వల్ల దేశంలోనే అత్యంత వెనకబడిన జిల్లాగా మారిందన్నారు. జిల్లాభివృద్ధికి ప్రస్తుతం అధికారంలో ఉన్న పాలకులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపి అభివృద్ధి పరచాలన్నారు. పెండింగ్లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు శేఖర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదోని నుంచి శబరిమలకు సైకిల్ యాత్ర..

**- గురుస్వామి రమేష్రెడ్డి ఆధ్వర్యంలో ఆరోసారి ప్రయాణం**

**ఆదోనిటౌన్, నవంబరు 8, ప్రభాతవార్త;**


ఆదోని నుంచి శబరిమలకు సైకిల్ యాత్రగా ఆరోసారి బయలుదేరుతున్నట్లు గురుస్వామి రమేష్రెడ్డి తెలిపారు. ఈ మేరకు శనివారం గురుస్వామి రమేష్రెడ్డి మాట్లాడుతూ పట్టణంలోని అశ్వర్థలక్ష్మినారాయణ దేవాలయంలోని గురుస్వామి నాగనాథన గురువు కోర్టు గుడి దేవాలయం నుంచి బిచ్చలి దేవేంద్ర గురుస్వామి ఆశీస్సులతో నలుగురు అయ్యప్పస్వామి భక్తులు మండలదీక్ష స్వీకరించి ఇరుముడి కట్టుకుని సైకిల్ యాత్రకు బయలుదేరుతున్నట్లు తెలిపారు. అభయాంజనేయస్వామి దేవాలయంలో స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సైకిల్ యాత్ర ఆంధ్ర, కర్ణాటక, తమిళనాడు మీదుగా కేరళ రాష్ట్రం చేరుకుని సుమారు 980 కిలో మీటర్లు సైకిల్ యాత్రగా ప్రయాణం కొనసాగిస్తామన్నారు. రోజుకు 80 కి.మీ. నుంచి 100 కి.మీ. మేర 11 రోజులు ఏకధాటిగా ప్రయాణం ఉంటుందన్నారు. అనంతరం శబరిమలలో కొలువుదీరిన ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి దర్శనం చేసుకుంటామన్నారు. అందరూ బాగుండాలి అందులో మనముండాలని కోరుకుంటూ ఈ సైకిల్ యాత్ర కొనసాగిస్తున్నామన్నారు. ఈ యాత్రలో కమలే శ్రీధర్, సరోదే నవీన్, మంజు వీరి యాత్ర దిగ్విజయంగా పూర్తి కావాలని కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు అందరూ అయ్యప్ప నామస్మరణతో దేవాలయ ప్రాంగణమంతా మర్మోగిస్తూ సాధారంగా సైకిల్ యాత్రను సాగనంపారు.

## హాస్టల్ విద్యార్థులు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలి

**- డాక్టర్ అరుణజ్యోతి**

**దేవనకొండ, నవంబరు 8, ప్రభాతవార్త;**
హాస్టల్ విద్యార్థులు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలని డాక్టర్ అరుణజ్యోతి సూచించారు. శనివారం మండలంలోని తెర్నెకల్ గ్రామంలోని ప్రభుత్వ బీసీ బాలుర సాంఘిక సంక్షేమ హాస్టల్-1, 2లోని విద్యార్థులకు వైద్య ఆరోగ్య పరీక్షలను డాక్టర్ అరుణజ్యోతి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. మొత్తం 398 మంది విద్యార్థులకు పరీక్షలు చేసి 63 మంది విద్యార్థులకు మందులను పంపిణీ చేశారు. ఇందులో గజ్జి, తామర, దురద, ఫంగల్ ఇన్ఫెక్షన్, పండ్లు, దగ్గు, జలుబు లాంటి చిరు వ్యాధులకు మందులను అందించినట్లు తెలిపారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత, చేతుల పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, పోషకాహారం గురించి తెలియజేశారు. మరుగుదొడ్లను శుభ్రంగా ఉంచాలని వార్డెన్ కోటేశ్వరయ్యకు వైద్యాధికారిణి సూచించారు. పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ కోటేశ్వరయ్య, ఆరోగ్య విస్తరణాధికారి రంగస్వామి, ఆరోగ్య కార్యకర్త నాగవేణి, ఎంఎల్హెచ్పీ శ్రీవాణి, ఆశా కార్యకకర్తలు, హాస్ట్ల్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా భక్త కనకదాసు 538వ జయంతి వేడుకలు

**హొళగుంద, నవంబరు 8, ప్రభాతవార్త;**


మండలకేంద్రమైన హొళగుందలోని పోలీస్స్టేషన్లో భక్త కనకదాసు 538వ జయంతి వేడుకలను ఎస్ఐ దిలీప్కుమార్ గురజాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భక్త కనకదాసు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎస్ఐ దిలీప్కుమార్, కురువ సంఘం నాయకులు మాట్లాడుతూ సామాజికతత్వవేత్తగా, స్వరకర్తగా, తన కీర్తనలను, రచనలతో సమాజంలో అసమానతలను, కుల వ్యవస్థపై ప్రజలను చైతన్యపరిచిన గొప్ప వ్యక్తి భక్త కనకదాసు అని తెలిపారు. ఆయన సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ చంద్ర, మాదాసి, మాదారి కురువ సంఘం మండలాధ్యక్షులు గర్జప్ప, సంఘం నాయకులు సిద్ధప్ప, మంజునాథ్గౌడ్, చిన్నహ్యాట ఆంజనేయ, గాదిలింగ, పాల్గొన్నారు.

## బాధితా కుటుంబానికి ఆర్థిక సాయం

**హొళగుంద, నవంబరు 8, ప్రభాతవార్త;**


మండలంలోని వన్నూరుక్యాంపు తలారి మూకప్ప శనివారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న అధికారులు కార్యాలయం తరపున మట్టి ఖర్చులకు రూ. 25 వేలు అందించారు. వీఆర్వో సూరంజినేయులు, వీఆర్లే, తలారి సిద్ధలింగ, మల్లయ్య, తిక్కయ్య, జయప్ప, సోమలింగ, హనుమంతు, నరసమ్మ, గాదిలింగ బాధితా కుటుంబాన్ని పరామర్శించారు.

## రిటైర్డ్ ఎస్పీ షేక్షావలి మృతి బాధాకరం

**- షేక్షావలి మృతి పట్ల నివాళి**

**హొళగుంద, నవంబరు 8, ప్రభాతవార్త;**


మండలంలోని రాజనగర్ కాలనీకి చెందిన రిటైర్డ్ ఎస్పీ షేక్షావలి శనివారం ఉదయం హైదరాబాద్లో గుండెపోటుకు గురై మృతిచెందారు. విషయం తెలుసుకున్న రాజనగర్ కాలనీ వాసులు రిటైర్డ్ ఎస్పీ షేక్షావలి మృతి పట్ల సంతాపం తెలియజేశారు. దూదేకుల సంఘం నుంచి దూదేకుల సంఘం సీనియర్ నాయకుడు కె.పి. పీరన్న, మసీదు ముత్తావలి, హుసేన్పీర్, ఎంపీటీసీ షేక్షావలి, దూదేకుల మండలాధ్యక్షులు టి.ఇ. సాయిభేష్, మసీద్ ముత్తావలి బడేసాబ్, హెచ్.పి. ముదక మసీదు ముత్తావలి సబ్బుసీని, బేల్దార్ పీరా, గుడుగుంటే సిద్ధప్ప, దూదేకులం యూత్ టి.పి. దాదావలి, మూలసాబ్, నెరణికి రంగన్న, మాబాషా, చినిగి, అలాగే దూదేకుల సంఘం నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు. రిటైర్డ్ ఎస్పీ సేవలను స్మరించుకున్నారు. ఆయన అకాల మరణం బాధాకరమని వాపోయారు.

## స్కిల్ నైపుణ్యాల్లో విద్యార్థుల ప్రతిభ

**చాగలమర్రి, నవంబరు 8, ప్రభాతవార్తః**


చాగలమర్రి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు నంద్యాల జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా స్కిల్ నైపుణ్యంలో అత్యంత ప్రతిభ కనబరిచినట్లు హెచ్ఎం జీవయ్యశనివారం తెలిపారు. పాఠశాలకు చెందిన హరిని, స్నేహలత, సునీత, గణేషులు స్కిల్ నైపుణ్యాలకు సంబంధించిన నమూనాలను ప్రదర్శించి వివరించారని వాటిని పలువురు ప్రశంసించడం జరిగిందన్నారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రశంస పత్రాలు అందజేశారు. విద్యార్థులను శిక్షణ బాలయ్య, జివికె రెడ్డిలను హెచ్ఎం, ఉపాధ్యాయులు అభినందించారు.

## రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు మదిరె పాఠశాల విద్యార్థులు

**ఆదోని రూరల్, నవంబర్ 8, ప్రభాతవార్త :**
నంద్యాలలో జరిగిన పోటీలలో విజేతలుగా నిలిచి రాష్ట్రస్థాయిలో పులివెందులలో అండర్ 14 విభాగంలో జరుగుచున్న పోటీలకు అలేఖ్య అనే విద్యార్థిని అలాగే అండర్ 17 విభాగంలో కాకినాడలో జరగబోయే పోటీలకు సరస్వతి మరియు లింగమూర్తి అనే విద్యార్థులు ఆదోని మండలంలో మదిరె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు శనివారం ఎంపిక కావడం జరిగింది. విద్యార్థుల యొక్క ప్రతిభను చూసి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగన్న మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడల్లోనూ రాణిస్తూ విద్యార్థులు తమ యొక్క నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని సూచించడం జరిగింది. అలాగే రాష్ట్రస్థాయి పోటీలలో మంచి ప్రతిభ చూపి పాఠశాలకు గ్రామానికి మరియు జిల్లా కి మంచి పేరు తీసుకువచ్చి జాతీయ స్థాయి పోటీలకు కూడా అర్హత సాధించాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుడు అయిన జి ఈరన్న ని ప్రధానోపాధ్యాయులు మరియు మిగతా పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందిస్తూ మరిన్ని విజయాలు సాధించాలని కోరడం జరిగింది.

## రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు విద్యార్థులు ఎంపిక

**ఆదోనిటౌన్, నవంబరు 8, ప్రభాతవార్త;**



మండలంలోని మదిరె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అలేఖ్య, సరస్వతి, లింగమూర్తి శుక్రవారం నంద్యాలలో జరిగిన జిల్లా స్థాయి సాఫ్ట్బాల్ పోటీల్లో విజేతలుగా నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం రంగన్న తెలిపారు. ఈ మేరకు శనివారం స్థానిక పాఠశాలలో ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయులతో కలిసి అభినందించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో పులివెందులలో జరగనున్న అండర్-14 విభాగంలో అలేఖ్య, అండర్-17 విభాగంలో కాకినాడలో జరగోబయే పోటీలకు సరస్వతి, లింగమూర్తి అనే విదా ర్యర్థులు ఎంపికయ్యారన్నారు. రాష్ట్రస్థాయిలో విద్యార్థులు ప్రతిభ చాటి పాఠశాలకు, గ్రామానికి మంచిపేరు తేవాలని ఆకాంక్షించారు. తమ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు క్రీడల్లో రాణించేలా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన వ్యాయమ ఉపాధ్యాయుడు జి. ఈరన్నను, హెచ్ఎం, ఉపాధ్యాయులు అభినందించారు.

## అయ్యవార్లకు సవాల్.. టెట్ పరీక్ష..!

**(మొదటి పేజీ తరువాయి ) : తక్కువ అర్హత మార్కులు:**
అర్హత సాధించడానికి అవసరమైన కనీస మార్కులను అంటే 40 శాతం తగ్గించి వారిపై ఉన్న ఒత్తిడిని తగ్గించాలి.. బోధనేతర ఒత్తిడిని తగ్గించడం జరగాలి..

**బోధనకే పరిమితం:-**
ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలి.. నాడు-నేడు పనులు, వివిధ రకాల సర్వేలు, ఆన్లైన్ వెబెక్స్ సమావేశాలు వంటిబోధనేతర పనుల ఒత్తిడిని పూరితగా తగ్గించాలి..యాప్ల నిర్వహణ, రికార్డుల తయారీ వంటి పరిపాలనా సంబందిత పనులకుగ్రామ, వార్డు సచివాలయం సిబ్బంది లేదా ఇతర సహాయక వ్యవస్థలను వినియోగించుకోవాలి..

**ప్రత్యేక శిక్షణ తరగతులు:-**
టెట్ కోసం సిద్ధమవుతున్న ఉపాధ్యాయులకు పాఠశాల సమయం ముగిసిన తరువాత లేదా సెలవు రోజుల్లో నాణ్యమైన, ఉచితంగాప్రత్యేక శిక్షణ తరగతులను ఏర్పాటు చేయాలి.. టీచర్లలో మానసిక ఒత్తిడిని తగ్గించడానికి కౌన్సిలింగ్ లాంటి మానసిక ఆరోగ్యకార్యక్రమాలను నిర్వహించాలి.. ఉపాధ్యాయుల నైతిక స్థైర్యాన్ని కాపాడి, వారు విద్యార్థులపై దృష్టి సారించేలా చూడటం ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత.. అందుకే ఈ సంక్షభాన్ని పరిష్కారించేందుకు ప్రభుత్వం అత్యవసరంగా, సానుకూలంగా స్పందించాల్సి నఅవసరం ఎంతైనా ఉంది..

## నల్లమలలో శాఖహార..మాంస హార.. జంతువుల లెక్కింపుపై.. అటవీశాఖ..!

**(మొదటి పేజీ తరువాయి ) :** అటవీలో వన్యప్రానుల వేటగాళ్లపై కొత్త రకమైన ట్రాఫ్ కెమెరాలను కనిపెట్టడం మరో విశేషం. రోళ్ళపాడు, మిడ్తూరు, ఆత్మకూరు డివిజన్ పరిధిలో పలు ముఖ్యమైన ప్రదేశాలలో స్మగ్లింగ్ నివారించే విదంగా అటవీశాఖ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. ఆల్ ఇండియా టైగర్ సెన్సెస్ పేరుతో అడవిలో తిరిగే జంతువుల ఆహారంపై గడ్డి, చెట్లు, పండ్ల మొక్కలతో పాటు జంతువులకు కావాల్సి న ఆహార భద్రతను ఏర్పాటు అటవీశాఖ అధికారులు చేసుకుంటారు.

సెన్సెర్ ట్రాఫ్ కెమెరాలతో అటవీశాఖ అధికారులు అప్రమత్తం... ఒక్కప్పుడు అటవీలో జరిగే వేటగాళ్లను స్మగ్లరులను పట్టుకోవాలంటే అటవీశాఖ అధికారులు పరుగులు తీసి వెళ్లాల్సి న పరిస్థితి ఉండేది. ప్రస్తుతం టెకా న్లాజి మారుతున్న నేపధ్యంలో అటవీశాఖలో కొత్త టెక్నాలాజితో ట్రాఫ్ కెమెరాలను ఏర్పాటు చేసి అటవీలో తిరిగే స్మగ్లరులను, వేటగాళ్లను క్షణలో పట్టుకునే విదంగా సెన్సెర్ ట్రాఫ్ కెమెరాల ఏర్పాటుతో అటవీశాఖ అధికారులను అప్రమత్తం చేస్తూ ఆ కెమెరాకు చిక్కారంటే స్మగ్లర్లు బయటికి రావడం కష్టాంతరంగా ఉంటుంది. అడవీ ప్రాంతంలో స్మగ్లరుల వేటను నివారించి అటవీ సంపద పర్యావరణం, పెద్దపులి సంరక్షణపై అటవీశాఖ అధికారులు కొత్త తరహాలో టెక్నాలాజిని వినియోగించుకోవడంలో రాష్ట్ర వ్యాప్తంగా ముందుకు దూసుకెళ్తూన్నారు. ఈ విషయంపై ఎన్ఎస్టిఆర్ నంద్యాల సర్కిల్ ఎఫ్డిపిటి బి.విజయ్కుమార్ ఐఫ్ఎస్ను ప్రభాతవార్త చరవాణి ద్వారా వివరణ కోరగా...

రాష్ట్ర వ్యాప్తంగా మొదటి విడతగా విశాఖపట్నం, చిత్తూరు, అనంతపురం, కడప, మార్కాపురం, గిద్దలూరుతో పాటు పలు డివిజన్లలో ఆల్ ఇండియా టైగర్ సెన్సెస్ నిర్వహించేందుకు అటవీశాఖ అధికార యంత్రాంగం ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారని ఎన్ఎస్టిఆర్ నంద్యాల సర్కిల్ ఎఫ్డిపిటి బి.విజయ్కుమార్ ఐఎఫ్ఎస్ ప్రభాతవార్తతో చరవాణి ద్వారా వివరణ ఇచ్చారు. ఎన్ఎస్టిఆర్ పరిధిలోని ఆత్మకూరు, గిద్దలూరు, మార్కాపురం, నంద్యాల డివిజన్ల పరిధిలో ఆదునికా టెక్నాలాజి మేధసుతో కూడిన ట్రాఫ్ కెమెరాలతో స్మగ్లరులు, వేటగాళ్ల ఆచూకిని రహస్యంగా తెలుసుకునేందుకు ధర్మల్ డ్రోన్ కెమెరాల ద్వారా రాత్రివేళ సమయంలో అటవీశాఖ సిబ్బంది వైఎస్సార్ స్మృతి వనం వాచ్ టవర్ మీదుగా ప్రతి రోజు అన్వేషణ చేస్తున్నారని వివరించారు. ప్రస్తుతం ఎన్ఎస్టిఆర్ పరిధిలో శాఖహారం, మాంసహార జంతువులను లెక్కింపు చేసేందుకు సిబ్బందికి శిక్షణ ఇచ్చేందుకు అధికారులు ఉన్నారని తెలిపారు. డిసెంబర్ నుంచి మే నెల వరకు ఆల్ ఇండియా టైగర్ సెన్సెస్ ఫేస్ -1 క్రింద ట్రాఫ్కెమెరాల ద్వారా శాఖ హర మాంసహార జంతువులను లెకి ౦్పు చేసేందుకు అటవీశాఖ అధికారులు సిద్దమవుతున్నారని తెలియజేశారు.

## నైపుణ్య పోటీల్లో పాల్గొన్న గడివేముల మోడల్ స్కూల్ విద్యార్థులు

**- సైకిల్ను ఎలక్ట్రికల్ సైకిల్గా మార్చి ప్రదర్శనలో ఉంచిన విద్యార్థులు**

**గడివేముల, నవంబరు 8, ప్రభాతవార్త;**


నంద్యాల దగ్గర పర్నాపల్లెలోని ప్రభాత్ కళాశాలలో జరిగే వొకేషనల్ కోర్సుకు సంబంధించిన నైపుణ్య పోటీలు శుక్రవారం నిర్వహించారు. ఈ పోటీల్లో గడివేములలోని ఏపీ మోడల్ స్కూల్ నుంచి ఆటోమోటివ్ ట్రేడ్ నుంచి ఆటోమోటివ్ విద్యార్థులు సాధారణ సైకిల్ను ఎలక్ట్రిక్ సైకిల్గా మార్చి పోటీల్లో పాల్గొన్నారు. ఈ సైకిల్ను విద్యార్థులు తక్కువ ఖర్చులో ఒక మోటార్, బ్యాటరీ అమర్చి ఎల క్ట్రిక్ సైకిల్గా మార్పు చేయడం జరిగిందన్నారు. ఈ రోజుల్లో ప్రతి చిన్న పనికి బైకు వాడడం వల్ల వాతావరణ కాలుష్యం జరుగుతుందని, మన దగ్గర ఉన్న పాత సైకిల్ను రూ. 2 వేలు ఖర్చు పెట్టి ఎలక్ట్రిక్ సైకిల్గా మార్చి చిన్నచిన్న పనులకు ఉపయోగించడం వల్ల డబ్బు ఆదా, వాతావరణ కాలుష్యం తగ్గుతుందని పాఠశాల ఆటో మోటివ్ విద్యార్థులు తెలిపారు. ఈ ప్రాజెక్టుకు ఆ పాఠశాల ఆటోమోటివ్ టీచర్ హుసేన్బాషా పూర్తి స్థాయిలో మార్గదర్శకం ఇస్తూ పర్యవేక్షించారు. పాఠశాల ప్రిన్సిపాల్ శైలజ మద్దతు ఇస్తూ సహకరించారు. ఈ ఎలక్ట్రిక్ సైకిల్ తయారీ విధానాన్ని పరిశీలించి నంద్యాల జిల్లా జీసీడీఓ అధికారిణి నాగసువర్చల, జిల్లా వీసీలు మద్దిలేటి, సుధీర్ అభినందనలు తెలిపారు.

## కాలాగుణంగా వవసతి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**పత్తికొండ, నవంబరు 8, ప్రభాతవార్త :**
కాలానుగుణగా వసతి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మండల రెండవ విద్యాధికారి రమేష్ వలస వెళ్ళు తల్లిదండ్రులకు పిలుపు నిచ్చారు. ఏపి ప్రభుత్వం వలస వేళ్ళే తల్లిదండ్రులల కుటుంబాల్లోని పిల్లలకు విద్యకు దూరం కాకుండా వారిని అదే గ్రామంలో ఉంచుతూ విద్యను అంధించే ఒక గొప్ప పథకాన్ని ప్రభుత్వం చేపట్టిందని దీనిని వలస వెళ్ళే తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకొని వారి కుటుంబాలలో చదువుకుంటున్న పిల్లలను ఈ కేంద్రాలలో వదిలి వెళ్ళాలని అలాగే ఆయా విద్యార్థులకు విద్యను దూరం కాకుండా సహాకరించాలని ఎంఈఓ...2 తెలిపారు. శనివారం పత్తికొండ మండలలంఓని నలకదొడ్డి, దేవనబండ, కోతిరాళ్ళ, దూదేకొండడ గ్రామాలలో కాలానుగునంగా వసతి కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఆయా గ్రామాల నాయకులు బత్తిని రాజశేఖర్, నాగేష్, పరమేష్, రంగస్వామి, గోవింద్ మాట్లాడుతు పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్కుమార్ ఆదేశ్రాలతో కేద్రాలు మంజూరు అయయ్యాయని నిభద్ధనలకు అనుగుణంగా నిర్వహించాలని వారు కోరారు. ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి, జాకీర్ హుస్సేన్, రామాంజనేయులు, ఉపేంద్ర, ప్రభాకర్, విద్యా కమిటీ చైర్మన్లు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## పేదల డాక్టర్ కలను చిద్రం చేస్తున్న చంద్రబాబు

**తుగ్గలి, నవంబరు 8, ప్రభాతవార్త :**
పేద విద్యార్థులు డాక్టర్ కావాలన్న కలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రభుత్వం చిద్రం చేస్తోందని వైసిపి సీనియర్ నాయకులు మాజీ జడ్పీటిసి జగన్నాథ్రెడ్డి అన్నారు. శనివారం పగిడిరాయి గ్రామంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించకూడదు అంటూ రచ్చబండడ కార్యక్రమాన్ని నిర్వహించి కోటి సంతకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు యువత మేధావులు అందరూ కలిసికట్టుగా ప్రభుత్వ మెడికల్ కళాశాలలను కాపాడుకోవాల్సి న అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో 18 ప్రైవేట మెడికల్ కళాశాలలు ఉంటే అందులో 12 కళాశాలలను చంద్రబాబు పాలనలోనే అనుమతులు వచ్చాయని గుర్తు చేశారు. గతంలో ప్రైవేట్ కళాశాలలను ప్రోత్సాహించిన చంద్రబాబు ఇప్పుడు వాటిని ప్రైవేట్ పరం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు బసిరెడ్డి, బోడిబండ సర్పంచ్ సౌజన్య, సర్పచ్ సలహాదారులు హానుమంతు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా కనకదాసు జయంతి

**ఆదోని రూరల్, నవంబర్ 8, ప్రభాతవార్త :**


కనకదాసు జయంతిని మండల పరిధిలోని నాగలాపురం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. 538వ కనకదాసు జయంతిని పురస్కరించుకొని కనకదాసు చిత్రపటంతో పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించి విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు మారుతి నాయుడు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేష్ చౌదరి పాల్గొన్నారు.

# నాయిబ్రాహ్మణులు అన్ని రంగాలలో రాణించాలి



**కర్నూలు, నవంబరు 8, ప్రభాతవార్త :** నాయిబ్రాహ్మణులు అన్ని రంగాలలో రాణించాలని దిశ డియస్పీ ఎం.ఉపేంద్రబాబు అన్నారు. శనివారం నాయిబ్రాహ్మణ అఫీషియల్స్ మరియు ప్రొఫెషనల్స్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో నాయిబ్రాహ్మణ కార్తీతక వనభోజన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరయిన డిఎస్పీ మాట్లాడుతు నాయిబ్రాహ్మణు లు ఆర్థికంగా అన్నిరంగాలలో రాణించాలని అంతేకాకుండా ప్రజలు అందరు శాంతియుత జీవనానికి అలవాటు పడాలని, ఇతరుల పట్ల ససోదరభావంతో మెలగాలని కోరారు.వక్తలు నోప ప్రధాన కార్యదర్శి ఎం.మద్దిలేటి, నోప మాజీ అధ్యక్షులు డా.సి.హెచ్. నవీన్‌కుమార్, నోప ఉపాధ్యక్షులు ఎస్.ధన విజయుడు, నాయి బ్రాహ్మణ సేవా సంఘం ప్రధాన కార్యదర్శి ఎం.సుబ్బారాయుడు తదితరులు మాట్లాడుతు ఈ సంవత్సరం నాయిబ్రాహ్మణులు దాదాపు 35 మంది ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం గర్వకారణమన్నారు. కాకుండా నాయిబ్రాహ్మణ కార్పోరేషన్ కు కనీసం రూ.100కోట్లు కేటాయించా లని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి నోప యువజన సంఘం అధ్యక్షులు లక్ష్మీపురం రాఘవేంద్ర, పసుపుల అధ్యక్షుడు ఎం.మధుబాబు, దేవనకొండ అధ్యక్షులు ఎం.పుల్లయ్య, పత్తికొండడ అధ్యక్షులు ఎం.చంద్రశవేఖర్, ఎమ్మిగనూరు అధ్యక్షులు ఎం.ఎల్.గిడ్డయ్య, ఎ.శేఖర్, రిటైర్డ్ ప్రిన్సిపల్ వీపనగండ్ల రాజశేఖర్, ఎం.మల్లికార్జున, బిజినవేముల శ్రీనివాసులు, ఎం.ఆంజినేయులు, కవితా వెంకటేశ్వర్లు తదితరులతో పాటు దాదాపు 1500 మంది వన భోజన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తా..

**: కె.ఆర్. మురహరి రెడ్డి..! శుభాకాంక్షలు తెలిపిన వైస్ చైర్మన్ నజీర్ అహ్మద్**

**ఎమ్మిగనూరు క్రైం, నవంబర్ 08 ప్రభాతవార్త :**



వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులుగా ఇటీవలే నియమితులైన ఎమ్మిగనూరు నియోజకవర్గానికి చెందిన ప్రముఖ నాయకుడు కె.ఆర్. మురహరి రెడ్డిని ఈ రోజు ఎమ్మిగనూరు పట్టణంలోని కెఆర్ మురహరి రెడ్డి నివాసంలో ఎమ్మిగనూరు మునిసిపల్ వైస్ చైర్మన్ మరియు నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు డి. నజీర్ అహమ్మద్ , వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు, పట్టణ 16వ వార్డు ఇంచార్జ్ బి. బజారి రెడ్డి , వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు మండల యువజన విభాగ అధ్యక్షులు బి. బసిరెడ్డి , పట్టణ 15వ వార్డు ఇంచార్జ్ సయ్యద్ ఫయాజ్‌లు మర్యాదపూర్వకంగా కలుసుకొని హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. నజీర్ అహ్మద్ మాట్లాడుతూ మురహరి రెడ్డి పార్టీ పట్ల నిబద్ధత, సేవా భావం కలిగిన నాయకుడని, ఆయనకు వచ్చిన ఈ నియామకం కర్నూలు జిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మరింత బలం చేకూరుస్తుందని అభిప్రాయపడ్డారు. పార్టీ కార్యకర్తలను సమన్వయం చేస్తూ,వైయస్ జగన్ ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటికీ చేర్చడంలో ఆయన పాత్ర ముఖ్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పార్టీ కొత్త జిల్లా ఉపాధ్యక్షుడు కె.ఆర్. మురహరి రెడ్డి మాట్లాడుతూ, "మన ప్రియతమ నాయకులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆలోచనలతో, ప్రజా సేవ పట్ల నిబద్ధతతో పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేస్తాను. కర్నూలు జిల్లా మొత్తం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శక్తిని మరింత విస్తరించడమే నా లక్ష్యం అని తెలిపారు.ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో, స్నేహపూర్వక చర్చల మధ్య విజయవంతంగా ముగిసింది. పాల్గొన్న ప్రతి ఒక్కరు మురహరి రెడ్డికి పుష్పగుచ్ఛాలు అందించి, భవిష్యత్తు బాధ్యతల్లో విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఎమ్మిగనూరు నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షులు ఎన్. యండి. షరీఫ్ , కర్నూలు జిల్లా కార్యదర్శి శ్రీ కదిరికోట రాజ్ కుమార్ , సోషల్ మీడియా సభ్యులు జశ్వంత్ ,నజీర్ యూత్ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## కనకదాసు కీర్తనలు ఎంతో ప్రాచుర్యం పొందాలి

**గడివేముల, నవంబరు08, ప్రభాతవార్త;**



పరమ భక్తుడు, తత్వవేత్త, సంగీతకారుడు, కవి, స్వరకర్త కనకదాసు అని, ఆయన కీర్తనలు సమాజంలో ఎంతో ప్రాచుర్యం పొందాయని గడివేముల మండల కురువ సంఘం నాయకులు అన్నారు. శనివారం నాడు మండలంలోని బిలకల గూడూరు గ్రామంలోని కురువ సంఘం కార్యాలయం, గొర్రెల పెంపకందారుల సహకార సంఘం ఆవరణలో 538వ కనకదాసు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కురువ సంఘం నాయకులు ముందుగా తమ ఆరాధ్య కుల దైవమైన శ్రీ భక్త కనకదాసు చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కురువ సంఘం నాయకులు మాట్లాడుతూ శ్రీ భక్త కనకదాసు కర్ణాటక రాష్ట్రం హవేరి జిల్లా బాడ గ్రామంలో 1509 సంవత్సరంలో భీరప్ప, బాచమ్మ దంపతులకు జన్మించాడన్నారు. ఒకరోజు ఉడిపిలో ఉన్న శ్రీకృష్ణుని దేవాలయంలో దర్శనం కోసం వెళ్లగా అక్కడ ఉన్న పూజారులు, పరిపాలనాధికారులు కనకదాసు వేషధారణను చూసి లోపలికి అనుమతించకపోవడంతో భక్త కనకదాసు తన కీర్తనలతో శ్రీకృష్ణుడిని ప్రార్థించగా శ్రీకృష్ణుడు గుడి గోడలు బద్దలు కొట్టుకుని దర్శనభాగ్యం కల్పించారనే చరిత్ర చెబుతుందన్నారు. నేడు కూటమి ప్రభుత్వం కనకదాసు జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కర్నూలు జిల్లా గొర్రెల పెంపకందారుల సహకార సంఘం డైరెక్టర్ పోతురాజు, యుగంధర్, ప్రసాద్, జిల్లా కురువ సంఘం నాయకులు డీలర్ రామకృష్ణ, పెద్దమనుషులు పోతురాజు వెంకట్‌స్వామి, వెంకట్‌రాముడు, వెంకటేశ్వర్లు, వైస్ ప్రెసిడెంట్ కోటపాటి శ్రీనివాసులు, సంఘం సభ్యులు నాగేశులు, రంగస్వామి, చిన్నసోమన్న, కుఉరువ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## స్మార్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుతో రాష్ట్రస్థాయికి రుద్రవరం



**రుద్రవరం, నవంబరు 8, ప్రభాతవార్తః** రుద్రవరం ఆదర్శపాఠశాల ఏపీ ఎంఎస్ రుద్రవరం విద్యార్థులు జిల్లాస్థాయిలో జరిగిన స్కిల్ కాంపిటేషన్‌లో అద్భుత ప్రతిభ కనబరిచి అగ్రికల్చర్ ట్రేడ్ విభాగం నుండి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జరిగిందని ప్రిన్సిపాల్ సంగేపు నాగేశ్వర్ రావు అన్నారు. జిల్లాస్థాయిలో ఈనెల 7న జరిగిన పోటీల్లో అగ్రికల్చర్ విభాగపు బృందం మొదటిస్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారన్నారు. విద్యార్థుల కృషి ఒకేషనల్ ఉపాధ్యాయులు జ్యోతిప్రియ, హరి, నిబద్ధత బృందం స్పూర్తి ఫలితంగా ఈగౌరవం లభించిందన్నారు. ఈవిజయానికి అగ్రికల్చర్ ట్రైనర్ జ్యోతి ప్రియ అధ్వర్యంలో విద్యార్థులు రూపొందించిన సోలార్ పవర్ మార్ట్ ఇరిగేషన్ ఇన్నోవేటివ్ ప్రాజెక్టు ప్రధాన పాత్ర పోషించిందన్నారు. ఈప్రాజెక్టు జిల్లాస్థాంలో ప్రథమస్థానాన్ని సాధించి ఈనెల 15న జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైందన్నారు. సంబంధిత ఒకేషనల్ ఉపాధ్యాయ బృందం అందించిన మార్గదర్శకత్వం ఎటిల్ విద్యార్థులు సాంకేతిక సహకారం తల్లిదండ్రులు, విద్యారులు సిబ్బంది ఈ విజయాన్ని ఆనందంగా స్వాగతించారు. అలాగే ఉపాధ్యాయ బృందానికి అఫీసు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపామన్నారు.

## బోధనా నాణ్యతను మెరుగుపరచడానికి ఉపాధ్యాయులకు శిక్షణ



**పగిడ్యాల, నవంబరు 8,ప్రభాతవార్త ;** బోధనానాణ్యతను ఉపాధ్యాయులకు మెరుగు పరచడానికి (టీచ్‌టూల్‌శిక్షణ) రెండు రోజుల శిక్షణా కార్యక్రమము స్థానిక జెడ్పీపాఠశాలలో శనివారం ముగిసింది. శిక్షణలో ఉపాధ్యాయులు, ఇద్దరు రిసోర్స్‌పర్సన్స్, ఎంఈఓ -1, పి.సుభాన్ కోర్స్‌డైరెక్టర్‌గా వ్యవహరించారు. టీచ్ టూల్ శిక్షణ గురించి వివరాలు. ఉపాధ్యాయుల బోధన సామర్థ్యాలను పరిశీలించడానికి పర్యవేక్షకులను ఎంపిక చేశారు. వీరికి గతంలో నందకొట్కూరులో శిక్షణ పొందారు. పర్యవేక్షకులు వారికి కేటాయించిన ఉపాధ్యాయుల బోధనను తరగతిగదిలో విద్యార్థులను పరిశీలించి నివేదిక సమర్పిస్తారు. నివేదిక ఆధారంగా విద్యాశాఖవారు ఉపాధ్యాయులకు కావలసిన బోధనా సామార్థ్యలకు సంబంధించిన శిక్షణను ఏర్పాటు చేస్తారు. ఒక్కొక్క పర్యవేక్షకుడుకి 16 మంది ఉపాధ్యాయులను కేటాయించి వారి తరగతిగదిలో వారి బాధ్యను పర్యవేక్షిస్తారు. ఉపాధ్యాయుల బోధనా సామార్థ్యాలును పెంచడానికి ఉపయోగపడుతుంది. శిక్షణ పొందిన అనంతరం తమకు కేటాయించిన ఉపాధ్యాయులను రెండు నెలలకు ఒక సారి వారి తరగతి గదులను పరిశీలిస్తారు. శిక్షకులుగా మధునాయుడు (సిఆర్‌పి) మల్లికార్జున (సిఆర్‌పి) రిసోర్స్‌పర్సన్స్‌గా, ఎంఈఓ -1 పి.సుభాన్ కోర్సుడైరెక్టర్‌గా వ్యవహరించారు. పగిడ్యాల, ప్రాతకోట జెడ్పీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కె.మధుసూధనరావు, సువర్ణ, ఎంపిపిఎస్ పాలమర్రి ప్రధానోపాధ్యాయురాలు షంషాద్ బేగం, ఉపాధ్యాయులు షంషీర్ ఖాన్, అరుణకుమారి, ప్రకాశం, శ్రీనివాసులు, రాజేశ్వరి, స్వరూపారాణి పాల్గొన్నారు. వారికి ధృవీకరణ పత్రాలు అందజేశారు.

## ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ సర్వసభ్య సమావేశం



**కర్నూలు విద్య, నవంబరు 8, ప్రభాతవార్తః** ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రభుత్వ సర్వజన వైద్యశాల కర్నూలు బ్రాంచ్ సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించారు.శాఖ అధ్యక్షులు బాలు నాయక్ మాట్లాడుతూ లా ్యబ్ అటెండెంట్ ల్యాబ్ టెక్నీషియన్ ఇన్ సర్వీస్ కింద వైద్య ఉద్యోగులకు ట్రైనింగ్ చేసుకోవడానికి వెసులుబాటు కల్పించింది. ఈనెల 21 లోపు అప్లయి చేసుకోవాలని ఏపీ మెడికల్ యూనియన్ ద్వారా ఈట్రైనింగ్ తెచ్చినట్లు వైద్య ఉద్యోగులకు తెలియజేశారు. గతంలో ఎంఎన్‌ఓస్ అదనపు హెచ్ఆర్‌ఏ తీసివేశారు. మరల అదనపు హెచ్ఆర్ ఇవ్వాలని యూనియన్ నాయకులు డిఎంఈకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. డిఎంఈ అదనపు హెచ్ఆర్‌ఏ ఇస్తామని హామి ఇచ్చినట్లు పేర్కొన్నారు. శాఖ సెక్రెటరీ ఖాజామోద్దీన్, యూనియన్ నాయకులు హరిచంద్ర నాయుడు, శశిరెడ్డి, సుశీలమ్మ, భాగ్యమ్మ, రామేశ్వరమ్మ, రమేష్ ఉరుకుందయ్య, నరసింహులు, శ్రీనివాసులు, గీతా, కళ్యాణి, జయలక్ష్మీ, రాజు, లక్ష్మీ, మంగమ్మ, శివలక్ష్మీ, యూనియన్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## వైసిపి ప్రజా ఉద్యమం పోస్టర్ ఆవిష్కరణ



**కర్నూలు అర్బన్, నవంబర్ 8, ప్రభాతవార్త :** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వై.యస్.ఆర్.సీపీ ప్రజా ఉద్యమం పోస్టర్ ను తమ కార్యాలయంలో ఆవిష్కరించిన వై.యస్. ఆర్. సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డివైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ నెల 12వ తేదీ బుధవారం 9:30 గం.లకు వై.యస్. ఆర్.సీ.పీ ప్రజా ఉద్యమం కార్యక్రమానికి సంబంధించి మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వై.యస్.ఆర్.సీ.పీ. ప్రజాఉద్యమం కార్యక్రమం కాటసాని రాంభూపాల్‌రెడ్డి ఇంటి దగ్గరనుంచి కల్లూరు తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేయడం జరుగుతుందనీ తెలిపారు. పాణ్యం నియోజకవర్గం పరిధిలోని నాయకులు, కార్పొరేటర్లు, కార్యకర్తలు, ప్రజలు, విద్యార్థులు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా పాల్గొని మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేస్తే భవిష్యత్తులో పిల్లలకు ఉచిత విద్య దూరం అవుతుందని వారికి జరిగే నష్టాన్ని తెలియజేసేందుకు ప్రతి ఒక్కరూ ర్యాలీలో భాగము అవ్వాలని పిలుపునిచ్చారు. వైఎస్ఆర్సీపీ కార్పొరేటర్లు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీచ్ టూల్ ట్రైనర్లకు సన్మానం



**డోన్, నవంబర్ 8, ప్రభాతవార్త :** డోన్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నవంబర్ 7, 8 తేదీల్లో టీచ్ టూల్ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. రెండు రోజుల ఉపాధ్యాయ శిక్షణలో మాస్టర్ ట్రైనర్‌లుగా నెహ్రూ నగర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ సురేష్ బాబు, పాతపేట ఉపాధ్యాయులు ఎన్ఎస్ బాబులు బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించారు. దీంతో వీరిద్దరిని ప్రధానోపాధ్యాయులు ఉమాదేవి, సత్యనారాయణ, ఉపాధ్యాయులు, సిఆర్పీలు రామాంజనేయులు, వెంకటేశ్వరమ్మ తదితర ఉపాధ్యాయులు పూలమాలలతో సత్కరించి దుస్సలువలతో సన్మానించారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్లు సురేష్ బాబు ఎంఎస్ బాబులు ఉపాధ్యాయులకు అర్థమయ్యే రీతిలో తెలియని విషయాలను తెలియజేశారని వక్తలు కొనియాడారు

## రాష్ట్ర అథ్లెటిక్స్ పోటీలకు కోసిగి కెజిబివి విద్యార్థిని..



**కోసిగి, నవంబరు 8, ప్రభాతవార్త :** కర్నూలులో ఇటీవల జరిగిన అథ్లెటిక్స్ పోటీలలో కోసిగి కస్తూరీబా గాంధీ బాలికల విద్యాలయంకు చెందిన విద్యార్థిని అమృత ఎంపికైనట్లు కెజిబివి పాఠశాల ప్రిన్సిపల్ షబానా అజ్మీన్ తెలిపారు..కర్నూలు జిల్లా తరుపున జిల్లాలోని అన్ని కస్తూరిబా పాఠశాలలకు సంబందించి ఒక్కరు కూడా రాష్ట్ర స్థాయికి ఎంపిక కాలేదన్నారు.. అయితే కోసిగికి చెందిన బాలిక అమృత 100 మీటర్ల పరుగు పందెంలో మొదటి స్థానం సాధించి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం హర్షనీయమన్నారు.. అంత మందిలో కోసిగి కెజిబివి పాఠశాల విద్యార్థిని స్థానం సంపాదించడం ఇందుకు కృషి చేసిన వ్యాయామ ఉపాధ్యాయులు సుమకు ప్రత్యేక అభినందనలు అన్నారు..

## నేడు చిప్పగిరికి ట్రైనీ కలెక్టర్లు రాక

పలు ప్రభుత్వ కార్యాలయాల రికార్డులు పరిశీలన చిప్పగిరి, నవంబర్, 08 ప్రభాతవార్త మండల కేంద్రమైన చిప్పగిరికి నేడు సాయంత్రం చిప్పగిరికి ట్రైని కలెక్టర్లు వస్తున్నట్లు ఎంపీడీవో అల్లా బకాష్ పేర్కొన్నారు. ఆదివారం ప్రభాతవార్త ఆయన మాట్లాడుతూ, చిప్పగిరి మండలం వెనకబడిన మండలాల్లో భాగంగా ఆస్పరషన్ బ్లాక్ కింద ఎంపిక అయిందన్నారు. కర్నూలు జిల్లాలో మద్దికేర చిప్పగిరి హాలగుంద మండలాలను ఎంపిక చేశారు అన్నారు. చిప్పగిరి కి 5 మంది ట్రైనీ కలెక్టర్లు వచ్చి ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో రికార్డులు, అధికారుల పనితీరు, పాఠశాలలో విద్యార్థుల చదువులు ఆసక్తి, భోజన వసతి, హాస్టల్లో అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ తనిఖీలు సోమవారం నుండి గురువారం వరకు చేపడతారన్నారు.కాబట్టి ప్రతి అధికారి అందుబాటులో ఉండి పనితీరును మెరుగుపరచుకోవాలన్నారు. ప్రతి అధికారి ఉదయం 9 గంటలకల్లా విధులకు హాజరు కావాలన్నారు. గ్రామ సచివాలయ సిబ్బంది ప్రతి ఒక్కరూ నిర్లక్ష్యం వీడి విధులకు హాజరు కావాలన్నారు. ఏ అధికారికి ఎవరికీ ఎలాంటి సెలవులు ఉండవన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి అధికారి విధులు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఇజాజ్ అహ్మద్, డిప్యూటీ ఎంపీడీవో నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న రైతుల ధర్నా విజయవంతం చేయండి

**కొత్తపల్లె, నవంబరు 8, ప్రభాతవార్తః**



మొక్కజొన్న రైతులు ప్రభుత్వం ఆదుకోవాలంటూ ఆత్మకూరులో చేపట్టబోయే ధర్నాను విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు యేసురత్నం అన్నారు. శనివారం ఎదురుపాడు, లింగాపురం, గోకవరం గ్రామాల్లో రైతులు అరబెట్టిన మొక్కజొన్న ధాన్యాని ్న పరిశీలించి ధర్నా కరపత్రాలు పంపిణి చేశారు. దళారులు మొక్కజొన్న కొనుగోలులో రైతులను మోసం చేస్తున్నారని వెంటనే కొనుగోలు కేం ద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకం వర్తింపచేయాలి

**– 16న కౌలు రైతు మహాసభలను జయప్రదం చేయండి**



**పాములపాడు, నవంబరు 8, ప్రభాతవార్తః** కౌలు రైతులకు ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం అమలుచేసి కౌలు రైతులకు రూ.20 వేలు ఇవ్వాలని కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి సుధాకర్, జిల్లా ఉపాధ్యక్షులు సామన్నలు డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని భానుముక్కల గ్రామంలో కౌలు రైతు సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కరపత్రాలు విడుదల చేశారు. అనంతరం సుధాకర్ మాట్లాడుతూ కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి ప్రతిఒక్కరికి అన్నదాత సుఖీభవ పతకం కింద రూ.20 ఇవ్వాలన్నారు. భూ యజమానులతో కాకుండా కౌలు రైతులకే ఇవ్వాలన్నారు. ఆర్‌బిఐ గైడ్‌లైన్స్ ప్రకారం ఎలాంటి షరతులు లేకుండా రూ.2 లక్షల రుణాలు ఇవ్వాలన్నారు. కౌలు రైతు చట్టాని ్న ప్రభుత్వం అమలు చేయలనా ్నరు. కౌలు రైతులు వ్యవసాయం చేయాలంటే ప్రభుత్వం వారికి అన్నివిధాలుగా ప్రోతా ్సహం ఇవ్వాలని వారు కోరారు. ఈనెల నంద్యాల్లో జరిగే మహాసభలకు కౌలు రైతులు అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.ఈకార్యక్రమంలో రైతులు గుండం భాస్కర్, గుండం సంపత్, మూల చెన్నయ్య, మూల నాగరాజు, గడ్డం ప్రభుదాస్‌లు పాల్గొన్నారు.

## పొలంలో వస్తువులు చోరీ

**మద్దికెర, నవంబరు08, ప్రభాతవార్త;**



మద్దికెర మండలంలోని ఎడవల్లి గ్రామ సమీపంలో కటికే నర్సోజీరావు పొలంలో విద్యుత్ మోటార్, వైర్లు, చోరీకి గురయ్యాయని మద్దికెర పోలీస్ స్టేషన్‌లో శనివారం ఫిర్యాదు చేశారు. దాదాపు రూ.లక్షకు పైగా వెచ్చించి వ్యవసాయానికి సరిపడా విద్యుత్ మోటార్లు, వైర్లను గత ఏడాది కొనుగోలు చేయడం జరిగిందని ఆయన వాపోయారు. ప్రతి ఏడాది ఇదే తంతు కొనసాగుతున్నప్పటికీ దొంగలను గుర్తించకపోవడం బాధాకరమని వాపోయారు.

## కనకదాసు 538 ఘనంగా జయంతి వేడుకలు



**కర్నూల్ హాస్పిటల్, నవంబర్ 8, ప్రభాతవార్త :** ఈరోజు కర్నూలు జిల్లా బి క్యాంప్ లోని బీసీ భవన్లో భక్త కనకదాస్ 538 జయంతి వేడుకల్లో పాల్గొన్న ఉమ్మడి కర్నూలు జిల్లా నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పాలకవీటి విజయకుమార్ డైరెక్టర్ మాట్లాడుతూ భక్త కనకదాసు గారు గొప్ప ఆధునిక కవి, తత్వవేత్త, సంగీతకారుడు మరియు ఆయన రచనలు శహరిభక్తిసార, నలచరిత్ర, నృసింహస్తవ, రామధ్యాన మొదలైన గొప్ప రచనలు రచించడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలోని మాదాసి కురువ, మాదారి కురువ సోదర, సోదరీమణులందరికీ భక్త కనకదాసు జయంతి శుభాకాంక్షలు తెలిపారు.బాలు, రమణ, రాఘవేంద్ర, హనుమంతు, బాలహుస్సేన్ పాల్గొనడం జరిగింది.

## ఏజీపీగా మాలపల్లివాసి

**– హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు**

**మంత్రాలయం, నవంబరు08, ప్రభాతవార్త;**



ఆంధ్రప్రదేశ్ అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా మాలపల్లివాసి ఎంపికయ్యారు. గ్రామానికి చెందిన శ్రీమఠం శివ అనే అడ్వకేట్ శనివారం ఏజీపీగా ఎంపికైనట్లు తెలిసింది. శివస్వామి పరమాన్‌దొడ్డి ఎస్ఎంకేవీ హైస్కూల్‌లో ఆయన విద్యాభ్యాసం చేశారు. మారుమూల గ్రామీణ ప్రాంతం నుంచి రాష్ట్ర ఉన్నత న్యాయ స్థానమైన హైకోర్టులో గవర్నమెంట్ ప్లీడర్‌గా ఎన్నిక కావడం గ్రామానికి మంచిపేరు వచ్చిందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. శివస్వామి మరింత ఉన్నతంగా రాణించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## కామ్రేడ్..చంద్రపుల్లారెడ్డి 41వ వర్ధంతిని జయప్రదం చేయండి

**నందికొట్కూరు, నవంబరు 8, ప్రభాతవార్త :**



ఈ నెల 9వవ తేదీన వేంపెంట గ్రామంలో జరిగే ప్రతిఘటన పోరాట నిర్మాత భారత విప్లోద్యమ అగ్ర నాయకులు కామ్రేడ్..చంద్ర పుల్లారెడ్డి 41వ వర్ధంతిని జయప్రదం చేయాలని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా కార్యదర్శి వై.నరసింహులు పిలుపు నిచ్చారు. శనివారం స్తానిక మున్సిపల్ ఆవరణంలో కరపత్రాలను విడుదల చేశారు.ఆయన మాట్లాడుతు భూమి కోసం భుక్తి కోసం దేశ విముక్తి కోసం సమాజం మార్పు కోసం ప్రజల కోసం తన ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన గొప్ప నాయకుడని ఆయన కొనియాడారు. ఆయన చూపిన ప్రతిఘటన పోరాట మార్గం మన ముందుందన్నారు. కావున ఆయన అభిమానులు, ప్రజాస్వామ్యవాదులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి ఆది, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## మలేరియా డెంగ్యూ విష జ్వరాలపై అవగాహన సదస్సు

**పత్తికొండ, నవంబరు 8, ప్రభాతవార్త:**




పట్టణంలోని రాజీవ్ నగర్ కాలనీలో ఉన్న ప్రాథమిక పాఠశాల యందు ప్రధానోపాధ్యాయులు నీలకంఠ ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో మలేరియా, డెంగ్యూ విష జ్వరాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి చిన్న వెంకటేశ్వర్లు మాట్లాడుతు విద్యార్థులకు డెంగ్యూ మలేరియా వంటి విష జ్వరాలు ఎలా ప్రభులుతాయో వివరిస్తూ వాటి బారిన పడకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం, మురుగు నీరు నిల్వ ఉంచకుండా చూచుకోవడం, దోమ తెరలు, వేప పొగను వాడడం, చేతులు శుభ్రంగా చేసుకోవడం లాంటి కీలక సూచనలు తెలియజేశారు. విద్యార్థులు తల్లిదండ్రులతో పరిసరాలు పరిశుభ్రత ఆవశ్యకతను తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు మారుతి, హెల్త్ అసిస్టెంట్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## లారీలను తనిఖీ చేసిన మార్కెట్‌యార్డు చైర్మన్

**నందికొట్కూరు, నవంబరు 8, ప్రభాతవార్త:**

స్తానిక మార్కెట్ యార్డు సిబ్బంది సెస్ సక్రమంగా వసూలు చేస్తున్నారా లేదా అని మార్కెట్‌యార్డు చైర్మన్ వీరం ప్రసాద్‌రెడ్డి శనివారం దామగట్ల వద్ద మొక్కజొన్న పంట లారీలను అకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు నేషనల్ హైవే ఏర్పడడంతో లారీలు ఎక్కువ బాగంగ నేరుగా వెళుతున్నాయని దీంతో యార్డుకు ఆదాయం తగ్గిందని సిబ్బందిని అప్రమత్తం చేసి మార్కెట్‌యార్డు ను అభివృద్ధివైపు తీసుకెళ్ళేందుకు తనిఖీలు చేస్తున్నట్లు చైర్మన్ తెలిపారు. మార్కెట్‌యార్డు పరిధిలో ఉన్న అన్ని చెక్ పోష్టుల వద్ద సెస్ వసూళ్ళను సక్రమంగా వసూలు చేయాలని ఆయన సిబ్బందికి సూచించారు.

## ఘనంగా భక్తి కనకదాసు జయంతి వేడుకలు

**ఆలూరు, నవంబరు 8, ప్రభాతవార్త:**



మండల కేంద్రంలోని రెవిన్యూ కార్యాలయంలో ఆర్.ఐ.బసన్నగౌడ్ ఆధ్వర్యంలో శనివారం భక్తి కనకదాసు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళీలు అర్పించారు. కనకదాసు జీవితం అతని భక్తిభావం, సామాజిక సమానత్వం సందేశాలను అధికారులు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో విఆర్వోలురవి, రామకృష్ణ, లింగప్ప, జూనియర్ అసిస్టెంట్ మహేష్, కంప్యూటర్ ఆపరేటర్ మహేంద్ర, తలారి తిమ్మప్ప, ఈరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డిని కలిసిన విద్యార్థి వింగ్ అధ్యక్షుడు

**తుగ్గలి, నవంబరు 8, ప్రభాతవార్త :**



వైఎస్సార్సీపి అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి వైసిపి విద్యార్థి విభాగ రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా, అసెంబ్లీ నియోజకవర్గాల స్టూడెంట్ వింగ్ అధ్యక్షులతో నిర్వహించిన సమావేశం సంధర్భంగా శనివారం తాలుకా అధ్యక్షులు కడమకుంట్ల రాజశేఖర్ ఆయనను కలిశారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతు విద్యార్థుల సమస్యల పరిష్కారంలో స్టూడెంట్ ఫెడరేషన్ నాయకులు కీలక పాత్ర పోషించాలని వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వ మెడికల్ కళాశాలలు ప్రైవేట్ వ్యక్తులకు కూటమి ప్రభుత్వం అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ ప్రజల మద్దతుతో ఆంధోళన కార్యక్రమాలు చేపట్టాలని సూచించినట్లు ఆయన తెలిపారు. నియోజకవర్గంలోని సమస్యలను ఆయన దృష్టికి తీసుకొని పోయినట్లు ఆయన తెలిపారు. పత్తికొండలో పాలిటెక్నిక్ కళాశాలను, గిరిజన విద్యార్థులకు ప్రత్యేకంగా ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ స్కూల్స్‌ను ఏర్పాటు విషయం తెలుపగా మన ప్రభుత్వం వచ్చిన వెంటనే పరిష్కారిద్దామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

## భోధనలో నాణ్యతను పెంచేందుకు శిక్షణ

**వెలుగోడు,నవంబరు 8,ప్రభాతవార్త:**

భోధనలో నాణ్యతను మెరుగుపరుయుకునేందుకు స్తానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోర్స్ డైరెక్టర్, మండల విద్యాశాఖ అధికారి నాగ బ్రహ్మం ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు రెండు రోజుల శిక్షణా కార్యక్రమం ప్రారంభించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో కోర్స్ రిసోర్స్ పర్సనల్‌గా దామోదర్, మహ్మద్ సలీం, వ్యవహారించగా మొత్తం 14 మంది అబ్జర్వర్లుగా హాజరయ్యారు. రిసోర్స్ పర్సన్ మాట్లాడుతు టీచ్ టూల్ ప్రోగ్రాం టీచర్స్ తమ భోధన సామర్థ్యాలను మెరుగు పరుచుకోవడానికి ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతొందని ఆయన తెలిపారు.



# టీడీపీతోనే.. అభివృద్ధి సాధ్యం

**- ఆలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి**





**హాలహర్వి, నవంబరు08, ప్రభాతవార్త;**
టీడీపీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి అన్నారు. శనివారం మండలకేంద్రమైన హాలహర్విలో పార్టీ కార్యాలయాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం సీఎం చంద్రబాబునాయుడు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. సూపర్ సిక్స్ పథకాల్లో తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తదితర సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. పార్టీలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందించిన ఘనత సీఎం చంద్రబాబునాయుడికే దక్కుతుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చం జరిగిందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పార్టీ అభివృద్ధికి, గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలన్నారు. పార్టీ అభివృద్ధి కోసం పనిచేసే కార్యకర్తలకు పార్టీలో సముచిత స్థానం ఉంటుందన్నారు. అనంతరం భక్త కనకదాసు జయంతి సందర్భంగా మండలకేంద్రమైన హాలహర్వి, నిట్రవట్టి గ్రామాల్లో కనకదాసు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జి ప్రహ్లాద్‌రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు హాలహర్వి శ్రీధర్, గూళ్యం ప్రకాష్, తిప్పయ్యస్వామి, టీడీపీ నాయకులు మారుతి, వెంకటేష్, మల్లన్న, డీపీ గాదిలింగప్ప, బీజేపీ నాయకులు బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ స్పెషాలిటీ ఐసియూలో.. ఏసీ లేక తీవ్ర ఇబ్బందులు

**- తక్షణ చర్యలు తీసుకోవాలని రోగులు విజ్ఞప్తి**




**కర్నూల్ హాస్పిటల్ నవంబర్ 7 ప్రభాతవార్త :**
కర్నూలు ప్రభుత్వాసుపత్రి లో కొన్ని రోజులుగాకార్డియాలజీ విభాగం ఐసియూలో సెంట్రల్ ఏసీ పనిచేయక, పేషెంట్లు ఆవేదన – ఫ్యాన్లతోనే కాలం గడుపుతున్న పరిస్థితికర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపర్ స్పెషాలిటీ బ్లాక్‌లోని కార్డియాలజీ విభాగం ఐసియూలో ప్రస్తుత పరిస్థితి రోగులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోంది. గతంలో ఈ ఐసియూకు సెంట్రల్ ఏసీ సదుపాయం ఉండేది. అయితే, కొంతకాలంగా అది పనిచేయడం లేదు అందువలన రోగులు తీవ్రమైన వేడి, తేమ వాతావరణంలో ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం ఫ్యాన్లు కూడా సరిపోక, వాల్ మౌంటెడ్ ఫ్యాన్లతోనే కాలం గడుపుతున్నారు. ప్రాణాపాయం ఉన్న రోగులు ఇలాంటి పరిస్థితుల్లో ఉండడం చాలా కష్టంగా మారిందని, ఆసుపత్రిలో ఉన్న సదుపాయాలు క్షీణించిపోవడం పట్ల అటెండర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యను అధికారులు నిర్లక్ష్యం చేయడం పట్ల వారు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రోగులు, వారి బంధువులు మాట్లాడుతూ – "ఇంత పెద్ద సూపర్ స్పెషాలిటీ బ్లాక్‌లో ఏసీ సదుపాయం లేకపోవడం సిగ్గుచేటు. అధికారులు వెంటనే చర్యలు తీసుకొని, పాత సెంట్రల్ ఏసీని మరమ్మతు చేయాలి లేదా కొత్త ఏసీలను ఏర్పాటు చేయాలి. కనీసం రోగులు ఇబ్బంది పడకుండా చూడాలి" అని కోరుతున్నారు. ఈ అంశంపై అధికారులు వెంటనే స్పందించి, కార్డియాలజీ ఐసియూలో సక్రమ సౌకర్యాలను పునరుద్ధరించాలన్నది పేషెంట్లు, వారి సహాయకులు కోరుచున్నారు

## బంటనహాల్ అభివృద్ధికి కృషి చేయండి

**: వైకుంఠం జ్యోతిని కోరిన బంటనహాళ్ గ్రామస్తులు**



**చిప్పగిరి, నవంబర్, 08, ప్రభాతవార్త**
బంటనహాళ్ గ్రామ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించండి అని బంటనహాళ్ గ్రామస్తులు శనివారం ఆలూరు టిడిపి ఇన్చార్జి వైకుంఠం జ్యోతిని కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సుశీలమ్మ తనయుడు టిడిపి యువ నాయకుడు సురేష్ ఆధ్వర్యంలో ఇన్చార్జి జ్యోతిని కలిసి గ్రామంలో సిసి రోడ్లు, స్మశాన వాటిక వెళ్లే దారి, బ్రిడ్జి, తదితర అభివృద్ధి పనులకు తోడ్పాటున అందించాలని కోరారు. దీంతో స్పందించిన ఇన్చార్జి వైకుంఠం జ్యోతి మాట్లాడుతూ గ్రామస్తుల అభిప్రాయం వరకు గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అంపయ్య, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలంలో పిడిఎస్ బియ్యం పట్టివేత..!



**శ్రీశైలంప్రాజెక్టు,నవంబర్8,ప్రభాతవార్త**
శ్రీశైలంలో ఆర్.టి.సి.బసా ్టండు పారి ్కంగ్ స్థలం వద్ద శనివారంనాడు శ్రీశైలం పోలీసులు పిడిఎస్ బియ్యం పట్టుకున్నట్లు సిఐ ప్రసాదరావు తెలిపారు.ఈ బియ్యంను వినుకొండ మండలం నడిగడ్డ వాస్తవ్యులు ఒంటేరు గురువయ్య,పోగుల దుర్గా వీరాంజనేయులు అను ఇద్దరు వ్యక్తులు 700 కేజిల బియ ్యంను తరలిస్తుండగా వారిని పట్టుకున్నట్లు చెప్పారు.పట్టుబడ్డ వ్యక్తులను అదుపులోకి తీసుకోని కేసు నమోదు చేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది రఘునాథుడు,రంగన్న,నానునాయక్ తదితరులు పాల్గోన్నారు.

## రాంకోలో యువకుడు మృతి

**కొలిమిగుండ్ల, నవంబరు 8, ప్రభాతవార్త:**
కొలిమిగుండ్ల మండల పరిధిలోని కల్వటాల గ్రామ సమీపంలో ఉన్న రాంకో సిమెంట్ ఫ్యాక్టరీలో ఉయ్యాలవాడ మండలం అల్లూరు గ్రామానికి చెందిన నక్క గొల్ల నారాయణ కుమారుడు ప్రసాద్ (30) అనే వ్యక్తి అమ్మార్ఫీర్ కంపెనీ ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తుండేవాడు శనివారం ట్యాంక్ పై కప్పు తగిలించసమయంలో జారికిందపడగా చేయి విరిగి తలకు గాయం కావడం చేత తాడిపత్రి ప్రభుత్వాసుపత్రికి తరలించగా అక్కడి వెళ్లేలోపే చనిపోయినట్లు డాక్టర్లు తెలిపారు. విషయం తెలుసుకున్న కొలిమిగుండ్ల సిఐ రమేష్‌బాబు సంఘటన స ్థలానికి వెళ్లి పరిశీలిస్తున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని సిఐ రమేష్‌బాబు తెలిపారు.

## రహదారి.. ప్రమాదాల నియంత్రణే లక్ష్యం

**: కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ .**
**జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**

**కర్నూలు నవంబర్ 08 ప్రభాతవార్త ప్రతినిధి :**
ప్రతి శనివారం రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులకు కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సంధర్భంగా ఈ రోజు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా పోలీసుస్టేషన్ పరిధులలో జిల్లా పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత , ట్రాఫిక్ నిబంధనల పై సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బైక్ లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించే విధంగా , ఓవర్ స్పీడ్ , ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకుండా, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతల పై ప్రజలకు అవగాహన కల్పించారు.



# అదృశ్యమైన విద్యార్థిని.. ప్రత్యక్షం



**చాగలమర్రి, నవంబరు 8, ప్రభాతవార్త:**
చాగలమ ర్రి పట్టణంలో ఉన్న కస్తూరిబా గాంధీ పాఠశాలలో శుక్రవారం అదృశ్యమైన విద్యార్థిని సుస్మప్రియ శనివారం ప్రత్యక్షమయ్యారు. పోలీసుల తెలిపిన వివరాల మేరకు అదృశ్యమైన విద్యార్థినిని గాలింపు చర్యల్లో భాగంగా కస్తూరిబా విద్యాలయం పైన ప్రత్యక్షమైందని పోలీసులు తెలిపారు. విద్యార్థిని ప్రత్యక్షం కావడంతో ఆ పాఠశాల ఎస్‌వో, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది ఊపిరిపీల్చుకున్నారు. సుస్మప్రియ అదృశ్యమైన క్షణం నుండి చాగలమర్రి ఎస్ఐ సురేష్, ఆళ్లగడ్డ టౌన్ ఎస్ఐ సిబ్బంది గాలింపు చర్యలు అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. తోటి విద్యార్థులతో యోగా చేస్తున్న సమయంలో ప్రధాన గేటు నుండి బయటకుపోవడం జరిగిందని అప్పటి నుంచి విరామం లేకుండా గాలింపు చర్యలుచేపట్టడం జరిగింది. ఏవరు చూడని సమయంలో పాఠశాల బయటకు వెళ్లి అక్కడ విశ్రాంతితీసుకుంటుందా లేక ఉదయం వచ్చి అక్కడికి చేరిందన్న విషయం ఏవరికి అర్థం కావడం లేదు. సుస్మప్రియ మానసిక పరిస్థితి సరిగాలేనందువల్ల గత 15రోజుల కింద కూడ ఇలానే బయటకు వెళ్లి తల్లిదండ్రుల వద్దకు చేరిందని మరోసారి బయటకు వెళ్లి ఇంటికి వెళ్లకుండా కనబడకపోవడంతో పోలీసులకు ఫిర్యాదుచేయడం గాలింపు చర్యల్లో భాగంగా శనివారం సాయంత్రం 4 గంటలకు పాఠశాల పైన గుర్తించారు. విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ శ్యామ్యుల్, కేజీబివి ఏసీపీ హేమంత్‌కుమార్, జిసిడివో నాగవర్చనల, సుస్మప్రియను విచారించారు. ఎస్ఐ సురేష్, జయప్పలను ఉన్నతాధికారులు అభినందించారు.

# మండలానికి శిక్షణకై వచ్చిన.. ట్రైనీ ఐఏఎస్‌లు

**- ట్రైనీ ఐఏఎస్‌లకు స్వాగతం పలికిన పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్, నీతి ఆయోగ్ రవిశంకర్**



**హొళగుంద, నవంబరు08, ప్రభాతవార్త;**
మండలకేంద్రమైన హొళగుందకు శనివారం శిక్షణ నిమిత్తం సచివాలయం-2కు ట్రైనీ ఐఏఎస్‌లు శనివారం రాత్రి చేరుకున్నారు. వారికి పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్, నీతి ఆయోగ్ రవిశంకర్ తదితరులు పూలమాలలతో ఘనంగా సత్కరించి ఆహ్వానం పలికారు. అనంతరం వారు మాట్లాడుతూ నీతి ఆయోగ్‌లోని ఆస్పిరేషన్ బ్లాక్‌లో భాగంగా ఐఏఎస్‌లకు హొళగుంద మండలంలోని వివిధ సమస్యలపై పరిశీలన జరిపి వాటి వివరాలను తమ శిక్షణలో ఉపయోగించుకుంటారని వారు తెలిపారు. వారు ముఖ్యంగా మూడు రోజులపాటు మండలంలోని వివిధ గ్రామాలను సందర్శించి పరిశీలన నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐఏఎస్‌లు శివంసింగ్(యూపీ), శివానీ (యూపీ), శివణేందరణ్ (తమిళనాడు), మైఖేల్(కేరల), నిధియా(కేరళ), ఆల్రె ఫ్రెడ్(కేరళ) తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింలను ఓట్ బ్యాంక్ కోసమే వాడుకున్నారు.

**: టిడిపి ఏపీ రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి గడ్డ పాక్రుదిన.**



**ఆదోని నవంబర్ 08 ప్రభాతవార్త.**
వైసీపీ హయంలో ఆదోని ముస్లింలను ఓట్ల కోసమే వాడుకున్నారని చేసింది ఏం లేదని గుంతకల్ మైనార్టీ పరిశీలకుడు ఏపీ రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి గడ్డ పొక్రుదిన్ అన్నారు. మంగళగిరిలో జరిగిన ప్రజా దర్బార్ సెంట్రల్ ఆఫీస్ లో ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింద న్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదోనిలో ముస్లిం మైనారిటీలకు ఏం పని జరగటం లేదని అన్నారు. ముస్లిం మైనార్టీలకు పెండింగ్లో ఉన్న సమస్య ఉపాధ్యాయుల కొరత మునిసిపల్ ఉర్దూ హై స్కూలు. అస్మియా హైస్కూల్లో ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు ఉన్న పాటలు చెప్పే టీచర్లను త్వరలోనే నియమించాలని కోరడం జరిగింది అదేవిధంగా సాయ ఈద్గా మైనార్టీ షాదీ ఖానా ఉర్దూ డిగ్రీ కాలేజ్ హాస్టల్ మైనార్టీల ది ఇవన్నీ పెండింగ్లో ఉన్నాయని ఈ సమస్యలను పరిష్కరించాలని మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని త్వరలోనే సమస్యలు పరిష్కార మార్గం చూపుతామని ఆయన హామీ ఇచ్చారని తెలియజేశారు

# రోడ్డు ప్రమాదంలో యువతి మృతి



**నందికొట్కూరు,నవంబరు 8,ప్రభాతవార్త:**
పట్టణంలోని పెట్రోలు బంకు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో హాఫ్రిన్ (23) అనే యువతి మృతి చెందింధి. శనివారం ఉదయం అఫ్రిన్ తన స్కూటర్‌కు పెట్రోలు బంకులో పెట్రోలు వేయించుకొని రోడ్డుపైకి రాగానే ఆత్మకూరు నుండి కర్నూలు వెళుతున్న ఆత్మకూరు డిపో బస్సు ఏపి29టిఎస్ 7379 స్కూటర్ ఢీ కొనడంతో ఆమెకు తీవ్రగాయాలు అయ్యాయి. చికిత్స నిమిత్తం స్తానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా అప్పటికే యువతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతిరాలు స్తానిక శ్లోకా పాఠశాలలో పని చేస్తున్నట్లు తెలిసింది. పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# గోవర్ధనగిరి వ్యక్తిపై.. గంజాయి కేసు నమోదు

**వెల్దుర్తి,నవంబర్8,ప్రభాతవార్త**
మండలంలోని గోవర్ధనగిరి గ్రామానికి చెందిన ఎరుకల లక్ష్మన్న అనే వ్యక్తిని గంజాయి కేసులో పట్టుకున్నామని వెల్దుర్తి సర్కిల్ సిఐ యుగంధర్ తెలిపారు.విశ్వసనీయ సమాచారం మేరకు మండలలోని మదార్‌పురం గ్రామ బస్‌స్టాప్ వద్ద శనివారం లక్ష్మన్న గంజాయిని తీసుకొని వెళ్తుండగా వెల్దుర్తి ఎస్సై నరేష్,సిబ్బందితో కలిసి పట్టుకున్నామన్నారు.అతని వద్ద నుంచి పచ్చి గంజాయిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు.సిఐ,ఎస్సైల వెంట ఏఓ అక్బర్‌బాష,ఆర్ఐ మంజుల తదితరులు పాల్గొన్నారు.



## కనకదాస సేవలు ఆదర్శనీయం



**కౌతాళం నవంబర్, 08, ప్రభాతవార్త :**
కౌతాళం మండల కేంద్రంతో పాటు ఉప్పరహల్ గ్రామంలో శ్రీ భక్త కనకదాసు జయంతిని పురస్కరించుకుని కురువ సంఘం పెద్దల అధ్వర్యంలో 538 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళీలు అర్పించారు. కనకదాసు జీవితం అతని భక్తిభావం, సామాజిక



సమానత్వం సందేశాలను అధికారులు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురువ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గుడిసె శివన్న కర్నూలు జిల్లా కురువ సంఘం కౌతాళం మండల అధ్యక్షులు ఉప్పరహల్ పెద్దలింగన్న వీరేశ్ నర్సింహులు చూడి సర్పంచ్ ఉప్పలప్ప శివ మల్లికార్జున మంజు రామస్వామి రామగోవిందప్ప ఈరన్న , నాయకులు తదితరులు పాల్గొన్నారు

## టిడిపి నాయకుడికి సంతాపం



**చాగలమర్రి, నవంబరు 8,ప్రభాతవార్త:** మండలంలోని రాంపల్లె గ్రామానికి చెందిన టిడిపి నాయకులు పెద్ద హసన్ (69) శుక్రవారం రాత్రి మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఆళ్లగడ్డ నియోజకవర్గ టిడిపి యువ నాయకుడు భూమా జగత్‌విఖ్యాత్‌రెడ్డి శనివారం రాంపల్లె చేరుకొని మృతదేహంపై పూలమాలలు వేసి నివాళ్లు అర్పించి కుటుంబ సభ్యులకు తమప్రగాఢ సంతాపం తెలిపారు. మృతుడి కుటుంబానికి భూమా కుటుంబం అన్నివిధాలుగా అండగా ఉంటుందన్నారు. సంతాపం తెలిపినవారిలో టిడిపి మండల అధ్యక్షుడు లాయర్ నరసింహారెడ్డి, కాటసాని రామిరెడ్డి, శివారెడ్డి, లక్ష్మీరెడ్డి, రమణారెడ్డి, బ్రహ్మానందరెడ్డి, చిన్న హసన్, జనార్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మద్దికెరలో 6 మంది ట్రైనీ ఐఏఎస్ అధికారులు



**మద్దికెర, నవంబరు08, ప్రభాతవార్త;**
మండలకేంద్రమైన మద్దికెరకు ఆస్పిరేషన్ బ్లాక్ ప్రోగ్రాంలో భాగంగా శనివారం 6 మంది ట్రైనీ ఐఏఎస్ అధికారులు వచ్చారు. ఈనెల 12వ తేదీన ఇక్కడ ఉండి వివిధ కార్యక్రమాల వివరాలను సేకరించి ఒక డాక్యుమెంట్‌ను ప్రభుత్వానికి అందజేస్తారని తహసీల్దార్ గుండాల నాయక్, ఎంపీడీఓ కొండయ్య, ఎస్ఐ విజయ్‌కుమార్ తెలిపారు.

## 10న మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్‌గా మల్లెపల్లె రంగడు ప్రమాణ స్వీకారం



**దేవనకొండ, నవంబరు08, ప్రభాతవార్త;**
ఈనెల 10వ తేదీన 10న ఆలూరు మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్‌గా మల్లెపల్లె రంగడు ప్రమాణ స్వీకారోత్సవానికి ఏర్పాట్లు చేస్తున్నరు. ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ ఆశీస్సులతో మండలంలోని పి.కోటకొండ గ్రామానికి చెందిన మల్లెపల్లె రంగడు వైస్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను వైస్ చైర్మన్‌ను ఎంపిక చేసినందుకు ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మలకు కృతజ్ఞతలు తెలియజేశారు. యార్డు అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. 10న జరిగే తన ప్రమాణ స్వీకారోత్సవానికి పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు.